# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



మంగళవారం 06, జూన్ 2023 | 16 పేజీలు


## సింగరేణిలో ఘనంగా దశాబ్ది వేడుకలు

- పాల్గొన్న డైరెక్టర్, కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




16వ పేజీలో...






## గణనీయంగా తగ్గుతున్న ముడి పామాయిల్ ధరలు



**ఆందోళనలో రైతన్నలు**

**కేంద్ర ప్రభుత్వ "ఎంఓయు " మాత్రమే ప్రత్యామ్నాయమా ?**

**లాభనష్టాలను బేరీజు వేస్తున్న ఉత్పత్తిదారులు**

**టన్ను ధర రూ.10వేలకు పడిపోతుందంటూ ప్రచారం**

**పరిష్కార దిశగా చైర్మెన్ కంచర్ల అడుగులు**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ఈ మధ్యకాలం దాకా ఆశాజనకమైన ధరలతో రైతుని సంతృప్తిపరచిన ఆయిల్‌పాం రంగం ఇప్పుడు సంక్షోభ దిశగా సాగుతున్నది. టన్ను ముడిపామాయిల్ ధర పోయిన మే నెలకు గరిష్ఠంగా రూ.13346 దగ్గర స్థిరపడింది. రానున్న మాసాల్లో ఇదింకా క్షీణించి రూ.10వేలకు దిగినా ఆశ్చర్యపోనవసరం

2వ పేజీలో...

















## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలందించాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు

9వ పేజీలో...




# గణనీయంగా తగ్గుతున్న ముడి పామాయిల్ ధరలు

(మొదటి పేజీ తరువాయి..)

లేదని.,సంబంధిత రంగానికి చెందిన కొందరు నిపుణులే చెబుతున్నారు. ఈ పర్యవసానం రైతుని క్రుంగదీస్తున్నది. క్రూడ్ పామాయిల్ దిగుమతులపై భారత ప్రభుత్వం సుంకం (ఇంపోర్ట్ డ్యూటీ) విధించే విషయంలో అనుసరిస్తున్న ఉదార వైఖరే ఈ సంక్షోభానికి కారణమనేది అందరికీ తెలిసిందే. దేశీయ క్రూడ్‌పామాయిల్ కన్నా.,విదేశాలనుంచి చౌకగా తెచ్చుకుంటున్నప్పుడు..,మన "సిపిఓ" కి విలువెక్కడుంటుంది. ఇప్పుడిదే మన దేశ పామాయిల్ రంగానికి పట్టిన దరిద్రం. సాలీనా మనకు 11 లక్షల టన్నుల క్రూడ్‌పామాయిల్ (రిఫైనరీల ద్వారా ఎడిబుల్ పామాయిల్ తయారీకి) అవసరపడుతుంది. కానీ మనవద్ద ఉత్పత్తి అవుతున్నది సంవత్సరానికి గరిష్ఠంగా 4లక్షల టన్నులు మాత్రమే. అంటే తత్తిమాది అంతా విదేశాలమీదనే ఆధారపడుతున్నాం. 7నుంచి 10 లక్షల టన్నుల దిగుమతి ఉంటుందని అంచనా. ఇన్ని లక్షల టన్నుల సిపిఓ దిగుమతి మీద సుంకం లేకపోవడంతో., మన రైతులు పండించిన దానికన్నా చాలా తక్కువ ధరల్లో అది గిట్టుబడి అవుతున్నది. అందువల్ల స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ లేకుండా పోతున్నది. వంటనూనెల వినియోగదారులకు తక్కువ ధరల్లో సరఫరా చేయాలనే ఆలోచనే ఇందుకు కారణం. రైతుల గిట్టుబాటు కన్నా..,మన కేంద్ర ప్రభుత్వానికి కోటానుకోట్ల మంది వినియోగదారుల ప్రయోజనమే సహజంగా ప్రధానంగా కదా. అందుకనే ఈ దుస్థితి మునుముందు కూడా కొనసాగుతుంది. దీనికి తోడు క్రమేపీ ఉత్పత్తి వ్యయం విపరీతంగా పెరిగిపోతున్న దశలో ఈ తాజా పర్యవసానాలు స్థానిక ఉత్పత్తిదారుని కలవరపెడుతున్నాయి. ఈ ప్రాతమంతా 80శాతానికి పైగా ఇదే సాగుమీద ఆధారపడ్డ విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందువల్ల రైతుల్లో నిరాశానిస్పృహలు అలుముకుంటున్నాయి.

### మరి పరిష్కారమెలా ??

ఈ సమస్యకి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కనీస మద్దతు ధరల "ఎంఓయు" మాత్రమే పరిష్కారమనే వాదనలు పెరుగుతున్నాయి. ఈ ఎంఓయు ఏమిటో ఒక్కసారి విశ్లేషిద్దాం. కేంద్ర వ్యవసాయ-రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి జాయింట్ సెక్రటరీ శుభాతాకూర్ ద్వారా ఇందుకోసం దేశంలోని మొత్తం 17 రాష్ట్రాలకు ప్రతిపాదన పంపారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణాతో పాటు ఈ రాష్ట్రాల్లో ప్రస్తుతం పామాయిల్ అధికంగా పండుతున్నది. 16.03.2023 తేదీన డిఓ నెంబర్: 3-14/2021-ఓపి(ఎస్‌బి) ద్వారా దేశంలోని ముడి పామాయిల్ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ని అందించేందుకు ఈ ప్రక్రియని మొదలెట్టారు. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా నిరంతరం, టన్ను ముడి పామాయిల్ కి (ఎఫ్‌ఎఫ్‌బి) రూ.13346 ఉండేలా ఇందులో నిర్ణయం జరిగింది. 01.11.2022 నుంచి 31.10.2023 వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఆ తరువాత మళ్ళీ పొడిగించుతూ పోతారు. ఐతే ఆయా రాష్ట్రాలు ఇందులో సంతకాలు చేయాలి. ఈ ఒప్పందం తమకు సమ్మతమేనని అంగీకారం తెలపాల్సి ఉంటుంది. ఇందులో చేరితే రైతుకు ధర గ్యారంటీ ఉంటుంది. ఇంతకుమించి భారతీయ పామాయిల్ ఉత్పత్తిదారునికి కనుచూపుమేరలో మరో గత్యంతరం కనిపించడంలేదు.

### ఛైర్మెన్ నేతృత్వంలో ప్రయత్నాలు :

తెలంగాణా నూనెగింజల సమాఖ్య ఛైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి ఈదిశగా ప్రయత్నాలు మొదలెట్టారు. మన రాష్ట్రాన్ని కూడా ఆ ఎంఓయు జాబితాకు చేర్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఎంఓయు ని అనుసరించడం తప్ప మరో మార్గం లేదని అన్నారాయన. రైతు సంఘాల నేతృత్వంలో ఈమేరకు సీరియస్ ఎఫర్ట్స్ పెడుతున్నామని, ఐతే ఒక్కసారి అందులో సంతకాలు పెడితే ఇక బయటకు వచ్చే మార్గంలేదని కంచర్ల చెప్పారు. భవిష్యత్తులో ఒకవేళ అన్నీ అనుకూలించి ధరలు పెరిగినా.,ఈ ఒప్పందపు ధరలతోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుందన్నారు.

అంతే కాకుండా ఈ పాలసీలో కేవలం క్రూడ్ పామాయిల్ కి మాత్రమే ధరలు దక్కుతాయని, నట్స్ కి డబ్బులు ఇవ్వరన్నారు. మరి ఈ విషయంలో రైతు నష్టపోతాడు కదా అని రామకృష్ణారెడ్డి వివరించారు. అంతే కాకుండా భవిష్యత్తులో ప్రైవేటు రంగం అభివృద్ధి చెందితే ఈ దుష్పరిణామాలు చాలా ఉంటాయని, పబ్లిక్‌రంగ సంస్థ నిర్వీర్యమైపోయే పరిస్థితులు దాపురిస్తాయని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లాభనష్టాలను బేరీజు వేసుకుని నిర్ణయం చెప్పమని ప్రభుత్వం వారు మనమీదనే భారం వేశారని, కొద్దిరోజుల్లోనే ఏదో ఒక నిర్ణయం తీసేసుకోకతప్పని పరిస్థితులే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో నిరంతరాయంగా కరెంటు



## రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**ములుగుటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రణాళిక బద్ధంగా పారిశ్రామిక విధానంతో నిరంతరాయంగా కరెంటు అందిస్తున్న రాష్ట్రం దేశంలో ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమని మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లీలగార్డెన్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి కార్యక్రమం ఘనంగానిర్వహించారు. రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, జడ్పీచైర్మన్ కుసుమజగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్‌లతో కలిసి ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. నాడు చీకట్లలో మగ్గిన తెలంగాణ నేడు వెలుగుల జిలుగులతో విద్యుత్ కాంతులతో వెలసిల్లుతుందని ఈ విజయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందు చూపేనని అన్నారు. జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కే.టి.రామారావు రానున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాక ముందు ఆరు గంటల కరెంటు రైతులు ఎంతో ఇబ్బంది పడే ఆనాటి ఉద్యమ స్మృతులను ఆమెగుర్తుచేశారు. ఈ రోజు కరెంటు అందరి ఇంటిలో నిరంతరాయంగా ఉంటుందని, తెలంగాణ రైతుల పట్ల ముఖ్యమంత్రికి ఎంతో ప్రేమ ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇంతటి సుపరిపాలన గతంలోఏ ప్రభుత్వం చేయలేదన్నారు. త్రాగునీరుకు ఏ బాధ లేకుండా కరెంటుకు ఏ బాధ లేకుండా ఇప్పుడు 30,40 లక్షల రూపాయల వ్యయంతో నూతన ప్రాజెక్టులు నిర్మాణం చేసి నాణ్యమైన కరెంటు అందిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని వ్యవసాయ భావన దగ్గర మీటర్లు వద్దని చెప్పి వ్యవసాయ బోరు బావులకు ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ కుసుమజగదీష్ మాట్లాడుతూ .. ఏ రాష్ట్రమైన ప్రగతి పథకంలో ముందుకు నడవాలంటే ప్రగతి విద్యుత్ సంస్కరణలు చాలాముఖ్యమని ఆయన అన్నారు. నాడు కారు చీకట్లో జీవించిన తెలంగాణ నేడు వెలుగులతో చూస్తున్నామన్నారు. అనేక విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి ముందుకు పోతున్నామని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి సుపరిపాలన దేశమే గర్వించేలా ఉందన్నారు. ఇది ముఖ్యమంత్రి గొప్పతనం అని ఆయన అభివర్ణించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి డీఈ నాగేశ్వరరావు విద్యుత్ ఉత్పత్తి వినియోగం నియోజకవర్గంలో అందిస్తున్న విద్యుత్ సేవల ప్రగతి నివేదిక వివరించారు. సమావేశం ముందు సాంస్కృతిక సారధి కళాకారులు అలరించారు. శాస్త్రీయ నృత్యాలతో చిన్నారులు అబ్బురపరిచారు. ఈ సమావేశంలో జడ్పీవైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరాఆవు, ఎస్ఈ మల్లికార్జున్‌రావు, గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, జడ్పీటీసీ సకినాల భవాని, రుద్రమదేవీ, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవీ, బుర్ర రజిత, సంబంధిత శాఖ అధికారులు, విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, జూన్5, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చే పిర్యాదుదారులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన బాధితుల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లా పోలీస్‌కార్యాలయంలో ప్రతిరోజు ప్రజావాణి ఉంటుందని ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉంటానని ఎస్పి తెలిపారు. ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడడమే పోలీసుల ప్రధాన కార్తవ్యం అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని, బాధితుల పిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఎస్పి ఆదేశించారు.



# వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ

## దేశంలో విద్యుత్ వినియోగంలో మనమే నంబర్ వన్..

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జూన్ 4 ప్రభాతవార్త :**

చీకట్లో మగ్గిపోతున్న రాష్ట్రాన్ని వెలుగు జిలుగుల తెలంగాణగా మార్చిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా పాలకుర్తిలో 132/33కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి అనంతరం మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి విద్యుత్ విజయోత్సవ సభకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ లోటు, నిరంతర కోతలు, పవర్‌హాలిడేలు, కరెంటు లేక పంటలు ఎండిపోయే దుస్థితి నుంచి ఇవ్వాళ రాష్ట్రం ఏర్పాటు తరువాత విద్యుత్ మిగులు రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో 27లక్షల 10వేల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, రైతుల తరుపున ఇతర అన్ని రకాల సబ్సిడీగా రూ.50వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ సహకారం అందించిందని తెలిపారు. విద్యుత్ రంగంలో అగ్రగామిగా పాలకుర్తి నియోజకవర్గం ఉందని ఆయన అన్నారు. రజకులకు నాయీబ్రాహ్మణుల సర్వీసులకు ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు సబ్సిడీ అందించామని ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో అదనంగా పోల్స్ వేయించామని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో మనమే నంబర్ వన్‌గా ఉన్నామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పాలించే రాష్ట్రాలలో విద్యుత్ సక్రమంగా అందించడం లేదని విమర్శించారు. ఆ పార్టీల నాయకులు గ్రామాల్లో ప్రజలకు లేనిపోని అబద్దాలు చెబుతున్నారని ప్రజలు ఎవరు నమ్మవద్దని వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో 24గంటలు కరెంటు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గతంలో తెలంగాణ వస్తే చీకట్లో ఉంటామన్న పాలకులు నేడు కళ్లు తెరవాలని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యుత్ శాఖ వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**ప్రభాతవార్త , హన్మకొండ:**

రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం మడికొండలో గల ఐటీ పార్క్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటి నీళులన పోశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని అన్నారు.ప్రభుత్వం హరితహారానికి సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాలు,పట్టణాల్లో ఇప్పటి నుంచే కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నారు.రాబోయే తరాలు అరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని సర్పంచ్ అన్నారు.ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరిప్రసాద్, పలువులు ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యుదుత్పత్తిలో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ

కోదాడ రూరల్, జూన్ 5 ప్రభాతవార్త

అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక మేళ్లచెరువు కాశీ నాథం ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అరవై ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వం విద్యుత్ సమస్యను పరిష్క రించలేదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాల కులు ఎద్దేవా చేశారన్నారు. వారి అంచనాలను తలకిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించింద న్నారు. వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.



సౌర విద్యుదుత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడే నాటికి స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం మెగావాట్లకు పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాడు సోలార్ పవర్ ఉత్పత్తి తక్కువ మెగావాట్లు మాత్రమే ఉండగా నేడు అది 5741 మెగావాట్లకు పెరిగిందనా న్నరు. ఉత్పత్తితో పాటు సరఫరాను కూడా మెరుగు పర్చడంలో తెలంగాణ విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధించాయన్నారు. రూ. 22,502 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, కొత్త లైన్ల నిర్మాణం చేపట్టడంతో పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగు తుందన్నారు. విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్త పవర్ స్టేషన్లను నిర్మాణం చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం నిర్మించిన 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఉత్పత్తి ప్రారంభ మైందని, 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో టిఎస్ జెన్‌కో దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణం తుది దశకు చేరిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎంపిపిలు, జడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని సర్పంచ్ మందడి వీరమ్మ రంగారెడ్డి, ఎంపిటిసి జానకమ్మ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమ కరపత్రాలు, గోడపత్రికలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్త అనంతరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మంజుల, త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధం వెంకటేశ్వర్లు, గంధం కృష్ణయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఎస్పీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఆదివారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని కోదాడ నియోజకవర్గ కార్యదర్శి కలకొండ భరత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నందిగామ అశోక్, ఉపాధ్యక్షులు కలకొండ శేఖర్, ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్, కార్యదర్శి కాంపాటి ఉపేందర్, కోశాధికారి అల్లి శ్రీను, బివిఎఫ్ కన్వీనర్‌గా మేళ్లచెరువు పవన్, కోకన్వీనర్‌గా బొజ్జ సురేష్, బూత్ ఇంచార్జిగా బచ్చలకూరి సురేష్, బూత్ కోఇంచార్జిగా మేళ్లచెరువు మురళిను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, రాంబాబు, విజయ్, తిరుపతయ్య, వీరగోపి, మధు, సాయి, వెంకట్, అన్వేష్, కిరణ్, నాగమురళి, అఖిల్, సురేష్, నాగరాజు, ధోని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సమగ్రాభివృద్ధే లక్ష్యం

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీ సమగ్రాభివృద్ధే లక్ష్యమని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. సోమవారం స్థానిక పంచా యితీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. అనంతరం పంచాయితీలో చేపట్టనున్న పనులకు సంబంధించి తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హన్మంతరావు, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, మూడ్ మహేందర్, పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, అంగన్వాడీ టీచర్ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన డీలర్ల సమ్మె

నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్లు చేపట్టిన సమ్మె సోమవారం మూడవ రోజుకు చేరింది. బియ్యం పంపిణీ నిలిపివేశారు. ప్రజలు బియ్యం కోసం రేషన్ దుకాణాల వద్దకు వెళ్లగా సమ్మెలో ఉన్నట్లు డీలర్లు సమాధానం ఇస్తున్నారు. గౌరవ వేతనం ఇవ్వాలని, కమీషన్ పెంచి నెలవారీగా చెల్లించాలని తదితర సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ

నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల - 2కు దాత ముందుకు వచ్చి సోమవారం క్రీడా సామాగ్రిని బహుకరించారు. గ్రామానికి చెందిన వాసికర్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన మనవరాలు వాసికర్ల విహారి రూ. 2.50 లక్షలు విలువ చేసే క్రీడా సామాగ్రిని అందజేశారు. జారుడు బల్ల, ఊయల, తూగుడు బల్ల, నిచ్చెన, కంప్యూటర్ డెస్క్ టాప్, ప్రింటర్ బహుకరించారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. పాఠశాల అభివృద్దికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాంబాబు, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ లక్ష్మీవీణ భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు సుజాత, యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు జ్యోతి, వెంకన్న, సిఆర్‌పి గోవర్ధన్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గర్భిణీ మహిళలకు సీమంతాలు





కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కమిషనర్ ఆదేశాల మేరకు కామేపల్లి సెక్టార్‌లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సోమవారం సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్యం జాగ్రత్తలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి. లలితమ్మ పలు సూచనలను చేశారు. పండుగ వాతారణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కామేపల్లి పంచాయితీలోని అంగన్వాడీ టీచర్లు డి. వసంత, ఏ. నిర్మల, ఎస్. సత్యవతి, పి. ఉపేంద్రమ్మ, ఆ సెంటర్లకు సంబంధించిన గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పరీక్షను తక్షణమే రద్దు చేయాలి



కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

ఆశా వర్కర్ల పరీక్షను తక్షణమే రద్దు చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి ఉప్పతల వెంకన్న, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామేపల్లి పిహెచ్‌సిలో డాక్టర్ నెల్లూరి చందనకు సోమవారం సిఐటీయు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు నెలకు రూ. 18వేలు వేతనం చెల్లించి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు. లేని యెడల ఆందోళనలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హట్కర్ బుజ్జి, కొర్రా నీల, కమల, చీమలపుష్ప, కళావతి, మంగతాయి, ఆరోగ్యం, నిర్మల, జానకి, మణి, శైలజ, దుర్గవేణి, అలివేలు, శౌరి, బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమ్మెకు పీవైఎల్ మద్దతు

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :

రేషన్ డీలర్లు చేస్తున్న సమ్మెకు పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నట్లు పీవైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రాకేష్ సోమవారం తెలిపారు. గౌరవ వేతనం ఇవ్వాలని, తరుగు వచ్చే విషయంపై అధికారులు స్పందించాలని, కరోన కాలంలో మరణించిన డీలర్లను ఆదుకోవాలని కోరారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వ సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని అన్నారు.

## టీచర్లు ఇంటింటా ప్రచారం.



కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త

జడ్పీహెచ్ఎస్ కామేపల్లి ఉపాధ్యాయులు, పీఎస్ ఊట్కూరు ఉపాధ్యాయులతో కలిసి ఊట్కూరు గ్రామంలో బడిబాట కార్యక్రమం పై సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, విద్య ద్వారానే ఏదైనా సాధ్యమని అందరూ చదవాలని అందరూ ఎదగాలని జడ్పీహెచ్ఎస్ కామేపల్లి ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమాశంకర్, పీఎస్ ఊట్కూరు ప్రధానోపాధ్యాయులు వి. శ్యామ్ సుందర్ కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## బీటీపీఎస్ విద్యుత్ ప్రగతి ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5ః




అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్(బీటీపీఎస్) ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ ప్రగతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని మాట్లాడారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. మణుగూరు-పినపాక మండలాల సరిహద్దుల్లో 1080 మెగావాట్ల సామర్థ్యం గల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)ను సుమారు 1050 ఎకరాల్లో నిర్మించుకోవడం జరిగిందని తద్వారా రాష్ట్ర అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. సీఈ బిచ్చన్న, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, జెన్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు టీడీపీ సంపూర్ణ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5ః



మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో పని చేసే కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని గత వారం రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. సోమవారం సమ్మె శిబిరాన్ని పినపాక నియోజకవర్గ టీడీపీ నాయకులు వట్టం నారాయణ దొర ఆధ్వర్యంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి కాంట్రాక్టు కార్మికులకు తమ మద్దతు తెలిపారు. యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద మధుసూధన్‌రావు, మేదరమెట్ల శ్రీనివాస్, దొడ్డి కృష్ణ, తోట వెంకటేశ్వర్లు, కూచిపూడి వెంకటేశ్వరరావు, శంకర్, ఖరీమున్నీసాబేగం, పసునూరి కృష్ణ, నాగేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా జోగు ప్రదీప్

*కొత్తగూడెం టౌన్, జూన్ 5 - ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు జోగు ప్రవీక్‌కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో జిల్లాలోని యువతను పార్టీలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని సూచించారు. కుమార్, పైడిపాటి రవీందర్, హరిహరన్ యాదవ్, రాజా, విజయ్, ప్రవీణ్, కిరణ్‌లు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథం

**-విద్యుత్ అద్భుత ప్రగతి**

**-తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5ః



అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, విద్యుత్‌లో అద్భుతమైన ప్రగతి సాధించిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం గుట్టమల్లారంలోని హనుమాన్ ఫంక్షన్‌హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణది ప్రథమ స్థానం అన్నారు. విద్యుత్ ప్రజలందరికి ఎంతో ముఖ్యమని అందులో రైతులకు మరింత ప్రధానమైందన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుందని, విద్యుత్ సరఫరాలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో విద్యుత్ సమస్యలు అనేకం ఉండేవని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సమస్య తీరిపోయిందని, రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తొలుత జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ జీవన్ కుమార్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాంఘవేంద్రరావు, ఏడు మండలాల్లో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పీఏసీఎస్ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లు, విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంబురాలు

**సింగరేణి సంస్థ మరింత పురోభివృద్ధి**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**-ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకం**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సింగరేణి సంస్థ మరింత పురోభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తూ, లక్ష్యాన్ని అధిగమించి అధిక ఉత్పత్తి సాధించి లాభాలు పొందుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ



దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సింగరేణి సంబురాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణ సాధన నిర్మాణంలో సింగరేణి కీలక పాత్ర పోషించాలని అన్నారు. సింగరేణిలో కష్టానికి తగిన ఫలితం దక్కుతుందనడానికి ఉద్యోగుల మంచి జీతభత్యాలు పొందడమే అన్నారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతూ అన్ని రంగాల్లో ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. సింగరేణి సంస్థ సమిష్టి కృషితో సంస్థ నష్టాలు అధిగమించి లాభాల బాటలో కొనసాగుతూ యావత్ పారిశ్రామిక రంగానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తొలుత పీవీ కాలనీలోని రామాలయం కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి, పీవీ కాలనీ క్రాస్ రోడ్డులో అమరవీరులు కొమురం భీం, చాకలి ఐలమ్మలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత జీఎం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి భద్రాద్రి స్టేడియం వరకు సింగరేణి ప్రగతి రన్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సింగరేణి ప్రగతి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. కారుణ్య నియామక పత్రాలు, ప్రోత్సాహక పురస్కారం చెక్కులు అందజేసి ఉత్తమ ఉద్యోగులను, అధికారులను సన్మానించి క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సింగరేణి డాక్యుమెంటరీ సీడీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం సామూహిక సహపంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మణుగూరు ఏరియా అధికారులు లలిత్‌కుమార్, డి.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, నర్సిరెడ్డి, వెంకటరమణ, సలగల రమేష్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, యూనియన్ల నాయకులు ప్రభాకర్‌రావు, వెలగపల్లి జాన్, రాంగోపాల్, వెంకటరత్నం, శ్రీలత, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.9.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5ః

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం మణుగూరు మండలంలో పర్యటించి రూ.9.50 కోట్ల వ్యయంతో నిర్మించే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మణుగూరు మండలం బొంబాయి కాలనీలో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బొంబాయి కాలనీ వరకు రూ.9కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే రూ.50లక్షల వ్యయంతో నిర్మించే మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ముస్లీం మైనార్టీ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, ముస్లీం పెద్దలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రం

## -నిరంతర విద్యుత్‌తో మెరుగైన సేవలు-దశాబ్ది ఉత్సవాల్లో కొండబాల,లింగాల



**మధిర,జూన్6(ప్రభాతవార్త**

తెలంగాణ ఏర్పడితే కరెంట్‌తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సిందేనన్న వారి నోటి నుండే నేడు విద్యుత్‌సరఫరాలో రాష్ట్రం బేష్ అన్న ప్రశంసలను పొందుతున్నదని,దీనికి సిఎం కెసిఆర్ ఆలోచనలే కారణమని సీడ్స్‌కా.ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో బాగంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో సోమవారం మధిర నియోజకవర్గ విద్యుత్‌శాఖ విజయోత్సవవేడుకలను మధిరలోని రెడ్డిగార్డెన్స్‌లో నిర్వహించారు. ఖమ్మం సర్కిల్ డిఎటిసిహెచ్ బాబూరావు అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన కొండబాల,లింగాలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,కౌన్సిలర్‌లు, విద్యుత్‌శాఖ అధికారులు హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన, జాతీయగీతాలాపనల అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యుత్‌శాఖ గడిచిన 9ఏళ్ళకాలంలో సాధించిన ప్రగతిని ఎల్ఇడి స్క్రీన్‌ల ద్వారా అధికారులు వివరించారు. ప్రధానంగా నాణ్యమైన విద్యుత్‌ను 24గం.లు ప్రజలకు, రైతాంగానికి అందిస్తున్న తీరును ప్రస్తుతించారు. అనంతరం మాట్లాడిన అతిధులు రాష్ట్రంలో రైతాంగానికి,ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందించడం ద్వారా గత పాలకుల విమర్శలను తిప్పికొట్టడమే కాక దేశంలోనే విద్యుత్‌సరఫరాలో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. విద్యుత్ సంస్కరణలతో పాటు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ప్రాంతాలలో పవర్‌ప్రాజెక్టులను నిర్మాణం చేపట్టి తద్వారా రాష్ట్ర అవసరాలు పోను మిగులు విద్యుత్ ఉత్పత్తిలో నిలవడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు,సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉమ్మడిరాష్ట్ర పాలనలో ఎప్పుడు ఉంటదో తెలియని పరిస్థితి ఉండేదని, రైతులు పొలాల్లో అర్ధరాత్రి అపరాత్రి అనేది లేకుండా కరెంట్‌కోసం కాపలా కాయాల్సిన దుస్థితి ఉండేదన్నారు. తెలంగాణ వెనుకబాటుకు గురైన పరిస్థితుల నుండి ప్రజల ఆకాంక్షలను సాధించేదిశగా రాష్ట్రాన్ని సాధించుకోవడంతో పాటు అన్నిరంగాల్లో తెలంగాణ ముందడుగులో ఉందని, దీనికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టి, బంగారుతెలంగాణ నిర్మాణ లక్ష్యమే ఆశయమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్ పర్సన్ మొండితోకలత,ఎంపిపి లలిత,కౌన్సిలర్ మల్లాదివాసు, మధిర ఎడిఇ ఎం.అనురాధ,ముదిగొండ ఎడిఇ భీమ్‌సింగ్, మధిర పట్టణం,రూరల్ ఎఇలు అనిల్‌కుమార్, నాగేశ్వరరావు,మామునూరు ఎఇ శ్రీనివాసరావు, ఎర్రుపాలెం ఎఇ జె.అనూష,బోనకల్ ఎఎఇ ఉమామహేశ్వరరావు,నాగులవంచ ఎఇ ఉమామహేశ్వరి, చింతకాని ఎఇ వెంకన్న, ముదిగొండ ఎఇ ఎం.శ్రీనివాస్,పమ్మి ఎఇ నారాయణలతో పాటు లైన్‌మెన్‌లు, ఎల్ఐలు,ఇతర అనుబంధవిబాగాల యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ



**బోనకల్ ప్రభాతవార్త:**

మీసేవ కలకొట వారి ఆధ్వర్యంలో సోమవారం బోనకల్ మండలం మోటమర్రి, గోవిందాపురం ఏ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కేతినేని ఇందు, బాగం శ్రీనివాసరావు, ప్రభుత్వ సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ విద్యుత్ వినియోగదారులకు గొప్ప అవకాశము అని గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంట్ బిల్లును చూయించి మెరుగైన, మన్నికైన 5 సరికొత్త 12, 7 వాట్‌ల ఎల్‌ఈడి బల్బులను 3 సంవత్సరాల వారెంటీతో పొందండి. ఒక్కో బల్బు కేవలం రూ.25 మాత్రమే అని, పాత 60 వాట్‌ల లేదా 100 వాట్‌ల ఎర్ర బల్బులు ఇచ్చినచో ఒక్కొక్క బల్బ్ రూ.15 మాత్రమే అని ఒక్క మీటరుకు 5 బల్బులు మాత్రమే ఇవ్వబడును. ఉదయం 7 గంటల నుండి అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుండి ఎల్‌ఈడీ బల్బులను పొందవచ్చు. కావున 5 బల్బ్‌లను 3 సంవత్సరాల వారంటీతో పొందగలరు. కావున గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిలలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**బోనకల్ ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని ఎస్ఎంసి చైర్మన్ కందుల పాపారావు కోరారు. ఆలపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బడిబాటలో భాగంగా విద్యార్థులు నమోదు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా అత్యధికంగా గురుకులంలో సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులుకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందని తెలిపారు. మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాలకు అన్ని సౌకర్యాలను కల్పించినందున పిల్లలను తప్పకుండా ప్రభుత్వ బడికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పైడిల రవి, ఉపాధ్యాయులు సిహెచ్.రవికుమార్, కే.రామ్మోహనన, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బంధం

**బోనకల్ ప్రభాతవార్త:**



మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి ఉత్వర్వులు జారీ చేశారు.

## పచ్చదనాన్ని పెంపొందిద్దాం.... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...



**కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఏవో బి.తారాదేవి కోరారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ ప్రాంతీయ కార్యాలయం కొత్తగూడెం వారు సరఫరా చేసిన ప్రచార సామాగ్రిని కామేపల్లి రైతు వేదిక వద్ద సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎవో తారాదేవి మాట్లాడుతూ రైతులకు పర్యావరణ దినోత్సవం,మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, భూసారాన్ని కాపాడుకోవాలని రైతులను కోరారు. కాలుష్యాన్ని నియంత్రిద్దాం అన్నారు. భావితరాల వారికి పచ్చని భవిష్యత్‌ను అందిద్దాం అన్నారు.రైతు వేదిక ఆవరణంలో పచ్చని మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.వేదిత, రైతుల నర్సింహారావు, బానోత్ రవి, అంబడిపూటి హరీష్, రఘుపతి,ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ పాల్గొన్నారు.






## కొవ్వొత్తుల ర్యాలీ



**మధిరటౌన్,జూన్5ప్రభాతవార్త**

ఒడిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదంలో అసువులుబాసిన వారి ఆత్మలకు శాంతిచేకూరాలని కోరుతూ మధిర పట్టణంలో స్విమ్మర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. స్థానిక అంబేద్కర్‌సెంటర్ నుండి తెలంగాణ తల్లివిగ్రహం వరకు ఈర్యాలీ కొనసాగింది. ఈకార్యక్రమంలో జంగానర్సిరెడ్డి, చుక్కరాంబాబు,పల్లపోతుప్రసాద్,యలమంద,అప్పారావు,ఎన్ఎస్ఆర్‌రెడ్డి, సాంబిరెడ్డి,నరసింహారావు,సుకూర్,రెహమాన్‌లతో పాటు పలువురు జూనియర్ స్మిమ్మర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృక్షసంపదరు కాపాడడంలో భాగస్వాములు కావాలి :జడ్జి



**మధిరటౌన్,జూన్5ప్రభాతవార్త**

పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ మానవాలికి ఆరోగ్యపరిస్థితులను కల్పిస్తున్న వృక్షసంపదను కాపాడుకోవాల్సిన బాద్యత మనలో ప్రతిఒక్కరిపై ఉన్నదని మధిర జూనియర్ సివిల్ జడ్జి కె.కార్తికరెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని కోర్టు ఆవరణలో బార్ ఆసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో బార్ అధ్యక్షుడు బోజెడ్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టికోటేశ్వరరావు,టి.వెంకట్రావ్,జింకలరమేష్‌నెల్లూరురవి,సుంకుమోహన్‌దాస్,గంధంశ్రీనివాసరావులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు సిద్ధం



**ముదిగొండ, జూన్ 5, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలకు ఇంగ్లీష్, తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలను ముద్రించారు. అందులోని భాగంగా సోమవారం మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ముదిగొండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, మండల పరిషత్ ఉపాద్యక్ష/లు దామోదర్, ముదిగొండ సర్పంచ్ లక్ష్మీ వెంకన్నలు ప్రారంభించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్ళకు ఏ మాత్రం తీసిపోకుండా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఇంగ్లీష్, తెలుగు మీడియం తరగతులను ప్రారంభించిందని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 25,000 పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, మండల విద్యాశాఖాధికారి ఇంద్రజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.




# సోమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన డిప్యూటీ కమీషనర్

*సూజాతనగర్, జూన్ 5 - ప్రభాతవార్త:*

మండలంలోని సోమేశ్వరస్వామి ఆలయం శివాలయాన్ని సోమవారం నాడు డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి సన్నిధిలో తదనంతరం ఆలయ విషయాలు జరుగుతున్న కార్యక్రమాలు జరగాల్సిన కార్యక్రమాలు నిలిచిపోయిన కార్యక్రమాల గురించి ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్త మండలిని అడిగి తెలుసుకున్నారు. దేవాదాయ శాఖ నిర్ణయాల ప్రకారం ఆలయ కార్యక్రమాలు నిర్వహించాలని అర్చకులు సమయపాలన పాటించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా



సమన్వయంగా పనిచేయాలని సలహాలు, సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# 108 ప్రధాన కార్యాలయంలో ఈఆర్‌వో పోస్టులకు ఇంటర్వ్యూలు

*కొత్తగూడెం టౌన్, జూన్ 5 – ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని 108 ప్రధాన కార్యాలయంలో ఎమర్జెన్సీ రెస్పాండ్ ఆఫీసర్స్ పోస్టులకు ఇంట్యూవ్యూ నిర్వహించడం జరుగుతుందని, ఏదైనా డిగ్రీ పాసై ఉండాలని, కంప్యూటర్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీసర్, గుడ్ టైపింగ్ స్కిల్స్ కలిగి ఉండి 20 నుంచి 28 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు అర్హులు. తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం వచ్చి ఉండాలని, హిందీలో కూడా బేసిక్ నాలెడ్జ్ కలిగి ఉండాలని, ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జతల జిరాక్సు సెట్స్, 4 ఫోటోలు వెంట తెచ్చుకోవాలని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రతీ రోజు ఇంటర్వ్యూలు ఉంటాయని, సికింద్రాబాద్‌లోని మేడ్చల్ రోడ్ దేవర్ యంజాల్ జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిటూనయట్‌లో సంప్రదించాలని, మరింత సమాచారం కోసం 7995061581 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

*జూలూరుపాడు, జూన్ 5 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో సోమవారం జూలూరుపాడు కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్‌మెంట్ మిషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఎల్‌డీఎం కో ఆరినడనేటర్ మద్దినేని రమేష్ మాట్లాడుతూ... యువతను నాయకులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఏఐసీసీ ఈ ప్రోగ్రాం తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో యువతకు సముచిత స్థానం కల్పిస్తున్నామని అన్నారురర. అనంతరం వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఇస్తే పార్టీ నష్టపోతుందని తెలిసి కూడా ఇచ్చిన సోనియమ్మకు పాదాభివందనాలని ఆ తల్లి ఇచ్చిన సహకారంతోనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కానీ కొంతమంది స్వలాభం




కోసం గద్దెనెక్కిన తర్వాత నీళ్లు అని నియామకాలనీ, ఉద్యోగాలని ప్రగల్బాలు పలికి ఇంతకు వరకు ఇచ్చిన దాఖలాలు ఏమీ లేవని, నిరుద్యోగ యువత హోటళ్లలో గుమస్తాలాగా చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, లచ్చు నాయక్, అచ్చయ్య, చాపలమడుగు నరసింహారావులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ప్రతిజ్ఞ

*జూలూరుపాడు, జూన్ 5 - ప్రభాతవార్త:*



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామ పంచాయతీలు వద్ద పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెకంటేశ్వరరావు సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడి కుమార్తెను పరామర్శించిన విప్



*కొత్తగూడెం టౌన్, జూన్ 5 - ప్రభాతవార్త:*

నేనున్నానని నీకే కాదని... బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కర్నే మురళి కుమార్తెను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పరామర్శించారు. మురళీ కుమార్తె లేఖన నక్షత్ర వారం రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో ఆరాధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇబ్బంది పడుతుంటే స్వయానా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు వారికి ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. 14 ఏళ్లుగా తానే అన్ని అనై మురళిని తన సోదరుడి కంటే ఎక్కువగా చూసుకుంటున్నారు. రైటర్‌బస్తీలో నివాసం ఉంటున్న మురళి ఇంటికి ఆదివారం రాత్రి చేరుకొని కుమార్తెను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే సమయంలో ఫోన్ చేసి రేగా సతీమణి సుధారాణి పరామర్శించారు.

# ఆవిర్భావ సంబురాల్లో పాల్గొన్న బీఎంఎస్ నాయకులు

*కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:*




సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంంఘ నాయకులు ఏరియాలోని సత్తుపల్లిలో జరిగిన సింగరేణి తెలంగాణ దశాబ్ది వేడుకల్లో పాల్గొన్నారు. ఏరియాజీఎం జక్కం రమేష్ అధ్యక్షతన జరిగిన సంబురాల్లో ఎస్‌వోటు జీఎం సామ్యూల్ సుధాకర్, ఏజీఎం కోటిరెడినడ, రఘురరాంరెడ్డి, బీఎంఎస్ నాయకులు పవన్‌కుమార్, మొగిలిపాక రవి, వినయ్, డి.రవి, శ్రావణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# దశాబ్ది వేడుకల్లో బీఎంఎస్ నాయకులు

*కొత్తగూడెం, జూన్ 5 – ప్రభాతవార్త:*

సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్ పాల్గొన్నారు. హెడ్డాఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు జరిగిన తెలంగాణ రన్‌లో పాల్గొన్నారు. డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఎంఎస్ నుంచి మాధవ్ నాయక్, జీవీ కృష్ణారెడినడ, ఊట్ల గణేష్, సంగం చందర్, అల్లి ప్రకాష్‌రావు, వీఎన్ మూర్తి, రాజమౌళి, గంధం సతీష్, ఉదయ్‌కుమార్, దాసరి శ్రీనివాస్, ఆనంద్, మొగిలిపాక నరసింహులు, గుత్తికొండ కృష్ణ, సర్వాణి రాజు, భూపతిరావు, వీరకుమార్, చంద్రశేఖర్, జాన్‌బాబు, రవిలు పెద్ద ఎత్తున రన్‌లో పాల్గొన్నారు. అనంతరం మాధవ్




నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబినద ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అంటే ప్రపంచానికి ఆదర్శవంతం అద్భుతమైన చైతన్యవంతమైనటువంటి ప్రజానీకం, కవులు కళాకారులు సంస్కృతుల బాండారం, మంచి మానవత్వపు విలువలకు పుట్టినిల్లు మన తెలంగాణ అని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరా ్వత నిరుద్యోగ యువత, కర్షకులు, కార్మికులు ముఖ్యంగా కాంట్రాక్టీకరణ నియంత్రణ జరగాల్సిన అవసరం ఉందని, కాంట్రాక్టు కార్మికుల కనీస జీతభతానయల విషయంలో యాజమాన్యం ఉదార స్వభావంతో ఆలోచించాల్సిన అవసరం ఉందని, సింగరేణి కార్మికుల సొంతింటి పథకం ఉద్యమ కాలం నాటి వాగ్దానాలు అమలు కావాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పవర్‌లో టాప్ తెలంగాణ...

**- ఈ ఘనత సీఎం కేసీఆర్‌దే**

**- చీమ్మచీకటి చీలుస్తూ నిరంతరం తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఇచ్చిన ఘనత సీఎందే**

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*చుంచుపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:*

పవర్‌లో తెలంగాణ రాష్ట్రం టాప్‌లో ఉందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌దేనని, చిమ్మ చీకటిని చీలుస్తూ నిరంతరం రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు అందిస్తోందని, క్రాప్ హాలీడే, పవర్ హాలీడేలకు చెక్కు పెట్టి 24 గంటల విద్యుత్‌ను సీఎం అందించారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి ఉత్సవాల్లో భాగంగా కమ్మ సత్రంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ అనుదీప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్న సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, క్రాప్ హాలీడే, కర్మాగారాలకు పవర్ హాలీడే లేకుండా చేసిన ఘనత సీఎందేనన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, జెడ్పీ సీఈవో విద్యాలత, విద్యుత్ ఎస్ఈ రమేష్, డీఈ శేషానరది, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, మండె వీరహన్మంతరావు, బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.







## ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 5 - ప్రభాతవార్త:*



ఈ నెల 11వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడల్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మేదరబస్తీ గొల్లగూడెంలో సీపీఐ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించుకునేందుకు పేదలకు రూ.10 లక్షలు ఇవ్వాలని అన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు అప్పులు రద్దు చేసి ప్రతీ గ్రూపుకు రూ.10 లక్షలు వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మాచర్ల రాజకుమారి, మాచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం రూ.21,841 కోట్ల బకాయిలు

**- విద్యుత్ సమస్యలు సవరించాలి : యెర్రా కామేష్**

సుజాతనగర్, జూన్ 5 - ప్రభాతవార్త:



గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించకుండా విద్యుత్ వేడుకలు నిర్వహించడం ఎంత వరకు సమంజసమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం సర్వారం గ్రామంలోని ఒడ్డుగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లేకపోవడంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో చిన్నపాటి వర్షం,గాలులకే తీవ్రంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వం విద్యుత్ డిస్కం సంస్థలకు సుమారు రూ:20,841 కోట్ల బకాయిలు ఉండటం మూలంగా విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి వెళ్లి భవిష్యత్తులో విద్యుత్ సంస్థలు నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్ రావు, పాయం శారద, భూక్యా కోటేష్, దేవరాజ్, బానోత్ సాయికిరణ్, అనసూయలు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద మృతులకు సంతాపం

*కొత్తగూడెం లీగల్, జూన్ 5 - ప్రభాతవార్త:*

రెండు రోజుల క్రితం ఒరిస్సాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో 289 మంది ప్రయాణీకులు మృతికి జిల్లా కేంద్రంలోని న్యాయవాదులు సంతాపం తెలిపారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన సంతాపసభలో వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. రైలు ప్రమాద మృతులకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. దుంద్ర రమేష్, రవిలాల రామారావు, సాహు సంతోష్‌లాల్, పిట్టల రామారావు, యాసా యుగంధర్, మనోరమ, రాజేశ్వర్‌రావు, రేపాక వెంకటరత్నం, పలివెల గణేష్‌బాబు, అనుబ్రోలు రాంప్రసాద్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తికి జీవితఖైదు

కొత్తగూడెం లీగల్, జూన్ 5 – ప్రభాతవార్త:

వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిత్ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం బర్లిపిట్ ఏరియాకు చెందిన తప్పబత్తిని రాంశంకర్ తల్లి కనకమ్మ ఇంట్లో అద్దెకు నివాసం ఉంటున్న భూక్యా బాబులాల్‌ను 27.04.2016న అద్దె డబ్బులు చెల్లించమని అడుగగా బాబులాల్ సదరు కనకమ్మతో గొడవ చేశాడని, తరువాత 28.04.2016న ఉదయం 8 గంటల ప్రాంతంలో తన తల్లిని చూడగా రక్త గాయాలు ఉన్నాయని రాంశంకర్ తెలిపారు. తన తల్లిని బాబులాల్ చంపి ఉంటాడని అనుమానిస్తూ కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అపనపటి ఎస్సై చంద్రమౌళి కేసు నమోదు చేయగా అపనపటి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు సదరు బాబులాల్‌ను అరెస్టు చేశారు. దర్యాప్తు అనంతరం జూలూరుపాడు మండలంలోని మాచినేనిపేటకు చెందిన భూక్యా బాబులాల్ ఆ నేరం చేశాడని అప్పటి ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో పది మంది సాక్షుల విచారణ అనంతరం బాబులాల్‌పై నేరం రుజువు కాగా జీవిత ఖైదు, రూ.2 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున రాధాకృష్ణమూర్తి వాదించారు.

## మున్సిపాలిటీలో పర్యావరణ దినోత్సవం

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 5 – ప్రభాతవార్త:




ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా పొడి చెత్త కొనుగోలు కేంద్రం డీఆర్‌సీసీ వద్ద సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ డ్రైవర్లకు అధిక మొత్తంలో పొడి చెత్తను సేకరించి రీ సైక్లింగ్ అయినటువంటి స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు, కౌనినసల్, ఇ శ్రీ ఫౌండేషన్ ఐటీసీ, వావ్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి సన్మానించారు. మిగిలిన స్వచ్ఛ ఆటో డ్రైవర్లు వారిని ఆదర్శంగా తీసుకోవాలని, మరింత పొడి చెత్తను సేకరించాలని అన్నారు.

## మండలంలో బీజేపీ నాయకుల పర్యటన

*సుజాతనగర్, జూన్ 5 - ప్రభాతవార్త:*

మండలంలోని గరీబ్‌పేట పంచాయతీలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పర్యటించారు. గరీబ్‌పేట గ్రామస్తులు అనేక సమస్యలను చిన్నికి వివరించారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు, డ్రైనేజీ, తాగునీరు, సాగునీరు సమస్యలు విన్నవించారు. మీ సమస్యల పరిష్కారం ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వారు ముందే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తాను స్థానికుడినని, తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నరేంద్రబాబు, గోపీచంద్, ఆకుల నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు వెంకన్న, వీరయ్య, నవీన్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న డైరెక్టర్ బలరాం

*కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనను ఎత్తుకొని ఘనంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేక తెలంగాణ రన్‌లో పాల్గొన్నారు. సింగరేణి సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు.

## బడిబాటలో పాల్గొన్న డీఈవో సోమశేఖరశర్మ

*జూలూరుపాడు, జూన్ 5 - ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డీఈవో సోమశేఖరశర్మ, ఎంపీపీ లావుడ్యా సోనీ మండలంలో ఉన్న హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీలో పాల్గొన్నారు. జూలూరుపాడు ఎంపీపీఎస్ నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు. విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మౌలిక సదుపాయాల గురించి డీఈవో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఈనెల 8న జరిగే భద్రాద్రి గోదావరి మహా హారతిని జయప్రదం చేయండి

**-భద్రాద్రి గోదావరి మహాహారతి అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి**




భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గోదావరి హారతిని ప్రారంభించి నిర్విఘ్నంగా నిర్వహిస్తూ, పవిత్ర జీవ నదులను కాపాడుకుందాం. నదుల యొక్క పవిత్రతను, విశిష్టతను, నదుల పరిరక్షణే ధ్యేయంగా, నదుల ఆవశ్యకతను వివరిస్తూ స్వామీజీలతో కలిసి ఈనెల 8వ తేదీన వాజేడు, వెంకటాపురం, ఎట్టపాక గ్రామాల మీదుగా సాయంత్రం 5 గంటలకు భద్రాచలం పట్టణంలో ప్రవేశిస్తున్న గోదావరి హారతి వ్యవస్థాపక అధ్యక్షులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి పార్టీ ఇంచార్జ్ పొలసాని మురళీ ధరరావుకి, ప్రముఖ స్వామీజీలకు భద్రాచలం పట్టణ ప్రారంభంలో ఘన స్వాగతం పలికి సాయంత్రం 6 గంటలకు జరిగే పవిత్ర గోదావరి పవిత్ర నదిని పరిరక్షించుకునేందుకు గాను ప్రముఖుల ప్రసంగాలు విని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భద్రాద్రి గోదావరి మహా హారతి అధ్యక్షులు డాక్టరు భూసిరెడ్డి శంకర్‌రెడ్డి, భద్రాద్రి ప్రాంత, ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రీరామ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## బాధితులకు జడ్పీటీసీ సహాయం



దుమ్ముగూడెం ప్రభాతవార్త : మండలంలోని సున్నంబట్టి గ్రామంలో ఆదివారం సంభవించిన గాలి దుమారానికి పలు ఇండ్లు ధ్వంసమైన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఇదిలా ఉండగా బాధిత కుటుంబాలకు దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మీ సోమవారం బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి డా.తెల్లం వెంకట్రావు, దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు అందించిన ఆర్థిక సహాయంతో బాధిత కుటుంబాలకు పరదాలను అందించారు. బాధిత కుటుంబాలకు అండదండగా ఉంటామని నిరుత్సాహ పడవద్దని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు వెంకన్నరాజు, జుంజురి జైసింహా, తోట రమేష్, అర్జున్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు బడిబాట కార్యక్రమం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బడిబాట కార్యక్రమం 2వ రోజు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బూర్గంపహాడ్ పాఠశాల ఉపాధ్యాయులచే బూర్గంపహాడ్ గ్రామంలో గొల్ల బజార్, రామాలయం, జక్కం బలరామ్ వీధి మొదలైన వీధులలో జరిగింది. తొలుత ఉపాధ్యాయులు ఎంపీపీఎస్ 1 పాఠశాలకు వెళ్లి ఆ స్కూల్‌లో 5వ తరగతి పాసైన విద్యార్థుల వివరాలు తెలుసుకొని వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి 6వ తరగతిలో అడ్మిషన్ గురించి వివరించి, ముగ్గురు విద్యార్థులను 6వ తరగతిలో జాయిన్ చేసుకున్నామని తెలిపారు. జీహెచ్ఎస్ బూర్గంపహాడ్ హెచ్ఎం జి.జాన్సన్, ఉపాధ్యాయులు సీహెచ్.సునందిని, ఎం.శ్రీనివాస్‌రావు, డిపి రామకృష్ణ, ఎన్.ఫణిశ్రీ, ఎస్.శంకర్, జె.వి.శైలజ, కె.విమల, బి.శ్రీనివాస్, టి.మంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2022లో పోడు భూములకు సర్వే చేసి గ్రామసభలో ఆమోదించిన వారికి పట్టాలు ఇవ్వాలని బుడ్డగూడెం గ్రామం ఆదివాసి గిరిజనులు కూడా పట్టాలు ఇవ్వాలని సర్వే ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు కలిసి సర్వే చేస్తామని చెప్పి ఇంతమటుకు చేయలేదని బుడ్డగూడెం పోడు భూములు సాగు చేసుకుంటామేని, ఆ భూమి ప్రభుత్వం భూమి కానీ ఫారెస్ట్ అధికారులు, మా భూమిని అనటం చాలా విడ్డూరంగా ఉంది, చుట్టుపక్కల భూములు సాగు చేస్తున్నారు. ఊరు మధ్యలో 140 ఎకరాల భూమి ఆదివాసీ గిరిజనల భూమి మాత్రం ఫారెస్ట్ అధికారులు మా భూమి అని చెప్పటం ఎంత అన్యాయము. ప్రభుత్వం ఒకసారి ఆలోచించి భూమి గిరిజనసులకు ఒప్పజప్పులని, అందుకోసం వారికి పట్టాలు ఇవ్వాలని, ఇవ్వని ఎడల 2023లో పోడు సాగు చేసుకుంటామని, దానికి ఫారెస్ట్ ప్రభుత్వం ఆటంకం పెట్టొద్దని గ్రామసభలో సర్వే చేసి పట్టాలు కూడా ఇస్తామని కూడా అధికారులు హామీ ఇచ్చారు. జూన్ 24 నుండి నెలాఖరు వరకు పోడు పట్టాలు ఇస్తానన్న ప్రభుత్వం హామీ ఇచ్చారు. అది అందరికీ వర్తింప చేయాలని కోరుతున్నాం. అది నెరవేర్చుకోవాలని బుడ్డగూడెం ఆదివాసీ గిరిజనల భూమి జోలికి ప్రభుత్వం గాని ఫారెస్ట్ అధికారులు కానీ రావద్దని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్. ఈ కార్యక్రమంలో వ్యకస మండల అధ్యక్షులు ఎస్.కే.అబిదా. కోర్స సైదమ్మ, మడకం నాగమణి, కల్లూరుప కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామసమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నడికుడి గ్రామానికి చెందిన కాక రాంబాబును దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్న సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయిన రాంబాబుకు ధైర్యం చెపుతూ బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని, అధైర్య పడవద్దని బాధిత కుటుంబానికి వారు తెలిపారు. అడ్వకేట్ కొత్తమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఎం.ఎం.నాయక్ ఐఏఎస్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమీషనర్ ఎంఎం నాయక్ ఐఏఎస్ (2005) కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ యూనిట్ కర్మాగారం పర్యావరణ దినోత్సవ వేడుకలు

సారపాక, ప్రభాతవార్త : 50వ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలం కర్మాగారంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో కార్మికులు మేనేజర్లు, గృహిణులు, పిల్లలు, పువల్లాకుమార్, సమంతసింగార్ (ఎన్విరాల్‌మెంట్ హెడ్) పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఐటీసీ ఫ్యాక్టరీ గేటు నందు జరిగిన పర్యావరణ ర్యాలీలో కార్మికులు, మేనేజర్లు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యఅతిథులుగా హెడ్స్ (ప్రాజెక్ట్స్) ఏ.హరినారాయణ, హెడ్‌మ్యాన్‌ఫ్యాక్చరింగ్ శైలేందర్‌సింగ్, ఓయం ఎన్‌బీయూ -1 కే.రాంబాబు సభను ఉద్దేశించి ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కార మార్గాలు అనే అంశంపై అందరికి అవగాహన కల్పించారు. ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం జరుగుతున్న కొన్ని ఉత్తమ పద్ధతులు క్లీనర్ టెక్నాలజీను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత పర్యావరణ ప్రతిజ్ఞను ఇంగ్లీషులో శైలేందర్, కే.రాంబాబు, గాదె రామకోటిరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులందరిచే చదివించారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పోటీ కార్యక్రమాలు వ్యాసరచన, చిత్రలేఖనాలు, నినాదాలు, క్విజ్ కాంపిటీషన్‌లో గెలుపొందిన కార్మికులకు, మేనేజర్లుకు కాంట్రాక్ట్ కార్మికులకు గృహిణులకు, పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చివరిగా జయంత్‌కుమార్‌దాస్‌కు ధన్యవాదాలు తెలిపిన పిదప ఐటీసీ ఉన్నతాధికారులు కలిసి ఐటీసీ పీఎస్‌పీడీ ప్రాంగణంలో 15న మొక్కలు నాటటం జరిగింది.



# 24 గంటలు కరెంటు సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-అధికారులకు ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా అప్రమత్తం చేస్తున్న మంత్రి పువ్వాడ**

**-ఖమ్మం నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్,మున్సిపల్ కమిషనర్ సురభి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలోని టీఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి పాల్గొని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గృహ, వాణిజ్య పరిశ్రమలు సహా అన్ని రంగాలకు నిరంతరం 24 గంటల విద్యుత్ సరఫరా, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా వ్యవసాయరంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తూ నిరంతర విద్యుత్ సరఫరాతో భారత దేశ ధాన్యగా రంగా తెలంగాణ అన్నారు. కోతలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిన తెలంగాణ పెరిగిన ఉద్యోగవకాశాలు అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అత్తికొద్ది కాలంలోనే డిమాండ్‌లోటు అధిగమించి కేవలం పట్టణాలలో మాత్రమే కాదు, పల్లెల్లోని గృహ, వాణిజ్య, పరిశ్రమల రంగాలకు కూడా 24 గంటల



నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక కొత్తగా 8.46 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. 27.49 లక్షల వ్యయంతో పంపు సెట్లకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని కొనియాడారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషితో ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కారం చేసేందుకు అధికారులు సహకరిస్తున్నారనితెలియజేశారు. ఎప్పటికప్పుడు మంత్రి పువ్వాడ జిల్లాలో విద్యుత్ సమస్య లేకుండా సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, ఏడిఈలు, డిఈలు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలన్నీ అందించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:



పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి గిరిజన విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ మొత్తం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం నాడు వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ స్వయం ఉపాధి పథకాల కొరకు దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన గిరిజనుల నుండి తన ఛాంబర్‌లో ఆయన దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే గిరిజన సంక్షేమ పథకాలు అందే విధంగా వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గురుకుల పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతిలో సీటు ఇప్పించుట కొరకు, పోడు భూముల పట్టాలకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, సబ్సిడి పైన ట్రెకాకర్ రుణాలు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటరు ఇప్పించుట కొరకు, కిరణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పై చదువుల చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుట కొరకు, వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణ నేర్పించడం కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, కుట్టు మిషన్లు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు చేసుకున్నారని, వాటిని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్‌లో పొందుపరిచి విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు పథకాలు అందేలా చర్యేలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# పాఠశాలల నిర్వహణకు కృషి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:



గిరిజన విద్యార్థులు విద్యాభివృద్ధికి పాఠశాలల పరిపాలన సౌలభ్యం కోసం ఉపాధ్యాయులు లేని చోట స్కూల్ అసిస్టెంట్లను సర్దుబాటు చేసి పాఠశాలల నిర్వహణకు కృషి చేయడం జరుగుతుందని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్‌సీఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో కన్వర్టెడ్ అయిన ఆరు ఆశ్రమ పాఠశాలలకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారము కౌన్సిలింగ్ ద్వారా వారి యొక్క విల్లింగ్ ప్రకారము నియమించిన ఉపాధ్యాయులు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో హెచ్‌డబ్ల్యూలుగా, హెచ్ఎంలుగా విధులు నిర్వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఏజిహెచ్ఎస్ కొత్తగూడెం, పాఠశాలలు, బాలికల పాఠశాలలు ఐదు, బాలుర పాఠశాల ఒకటిలలో స్కూల్ అసిస్టెంట్లను సర్దుబాటు చేయడం జరిగిందని, రేపటి నుండి ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఎంఓ రమణయ్య, జూనియర్ అసిస్టెంట్ అశోక్, వివిధ పాఠశాలల నుండి వచ్చిన స్కూల్ అసిసెనంట్లు తదితరులు పాల్గొన్నారు.




## పోలీసుల విశేష సేవలకు పతకాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సురక్ష దినోత్సవం పురస్కరించుకొని పలు విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన పోలీసులకు ఉత్కృష్ట అతి ఉత్కృష్ట సేవా పతాకాలను, ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ అందజేశారు. 2022 సంవత్సరానికి గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఈ పతకాలను జిల్లా వ్యాప్తంగా 35 మంది పోలీస్ సిబ్బంది పతకాలను అందుకున్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఖమ్మం జిల్లా 35 మంది పోలీస్ సిబ్బందికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో విధులు నిర్వహిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవా పథకాలు స్వీకరించడం ఆనందదాయకమన్నారు. ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభ కనబరిచి, ప్రజలకు మరిన్ని సేవలను అందించాలన్నారు.

## అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 9వ డివిజన్ మహేంద్ర షోరూం రోడ్డు నందు మున్సిపల్ సాధారణ నిధులు నుండి రూ.7లక్షల50వేల వ్యయంతో సీసీ, డ్రైన్ నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. డిఈ రంగారావు, నాగులు మీరా, నరసింహారావు, కృష్ణారావు, రమణ, లక్ష్మణ్, ఉపేంద్రచారి, శ్రీకాంత్, బ్రహ్మారెడ్డి, సత్యం, రహీం, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జాగటి మధు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో యూనీట్ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడుగా జాగటి మధుని ఎన్నుకుంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసారు. భారత రాజ్యాంగం, అంబేద్కర్ ఆలోచన విధానం, దళిత బహుజన ఉద్యమాలపై అవగాహన ఉన్న ఉన్నత విద్యావంతుడు అయిన జాగటి మధు మాలల అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్, జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, స్టీరింగ్ కమిటీ పెద్దలు సుఖభోగి కోటేశ్వరరావు, గులగట్టు ఎల్లయ్య, చిలకబత్తిని కనకయ్య, ఇతర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ మంత్రి దయాకర్ రావు

## వివిధ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం



**ములుగు/ములుగుటౌన్,ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఈ నెల 7న ములుగు కు రానున్నారు. ములుగు పర్యటనను పురస్కరించుకొని చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కేటిఆర్ రాక సందర్భంగా ములుగులో ఏర్పాట్లను స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ కవితలు పరిశీలించారు. తదనంతరం ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 7 ములుగుకు రానున్నారని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయానికి రూ. 65 కోట్లు, కోటి రూపాయలతో మేడారం శాశ్వత ప్రాతిపదికన 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు చేయనున్నారని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో 30 లక్షల నిధులతో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన, సిసి రోడ్ల ప్రారంభోత్సవం చేయనున్నారని పేర్కొన్నారు. రామప్ప లో అదే రోజు ఇరిగేషన్ డే గోదావరి జలాలకు పూజలు చేయానున్నారని తెలిపారు. ములుగు జిల్లా సాధన హైస్కూల్ ప్రక్కన ప్రాంగణంలో బహిరంగ సభ సుమారు 10 వేల మందితో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ సభలో రెండో విడత గొర్రెల పంపిణీ 125 యూనిట్లు పంపిణీ చేయనున్నారని ఆయయన తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడు ను పరిశీలించి సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను మంత్రి సందర్శించారు. ములుగు గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావు పల్లె వద్ద నిర్మించిన స్మశాన వాటికను, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయనున్న శిలాఫలకాల స్థలిని పరిశీలించారు. ఆ తరువాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని, బండారుపల్లి గ్రామ శివారులో నిర్మించే సేవాలాల్ భవన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్‌సి నాగేందర్ రావు, ఈ.ఈ వెంకటేశ్, ఇరిగేషన్ ఎస్.ఈ విజయ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ ప్రేమలత, మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి, డిడబ్ల్యూఓ ప్రేమలత, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమ దేవి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, మంజుల, ఎంపీడీఓలు ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణలేని చలివేంద్రం

## పట్టించుకోకుండా గాలికొదిలేసిన వైనం



**నెల్లికుదురు, జూన్ 6, ప్రభాతవార్త**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటీవల ఎంతో అర్భాటంగా ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు పేరుమీద భస్టాండ్ సెంటర్లోని చింతచెట్టు క్రింద చలివేంద్రంను ఏర్పాటు చేసి,పలువురు మండల స్థాయి నాయకులతో ప్రారంభించిన చలివేంద్రం తొలుత కొన్ని రోజులు కుండల్లో మంచినీటిని ఏరోజుకారోజు పోస్తు భస్టాండ్ బాటసారులు,దూపగొన్న పలువురికి మంచినీటి అందించిన చలివేంద్రం కొద్దిరోజుల్లోనే రానురాను క్షీనదశకు చేరుకోవడంతోపాటు, చలివేంద్రానికి వేసిన ప్లెక్సి గుడారం లేకుండా పోయి, కుండలు మాత్రమే మిగిలాయి. అ మంచినీటికుండలు కూడ పరిశుభ్రంగా లేకపోవడంతో నీటిని తాగడానికి ప్రజలు చీదరించుకుంటున్నారు. ఇంతమాత్రానికి ఎందుకు చలివేంద్రం ప్రారంబించాలని, ఎందుకు గాలికొదిలేయాలని అదికూడ ఎమ్మెల్సీ పేరుతో వెలుగు వెలిగిన చలివేంద్రాన్ని పట్టించుకునే వారు లేకపోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## నాణ్యమైన విద్యను అందించడమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మహబూబాబాద్, జూన్5, ప్రభాతవార్త**

వనరులను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విజయం సాదించిందని, నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కోర్టు ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం భారీ ర్యాలీతో ఆటపాటల నడుమ బాలాజీ గార్డెన్ వరకు చేరుకొని అక్కడ విద్యుత్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయి విద్యుత్ దినోత్సవాన్ని నిర్వహించడం విద్యుత్‌శాక ప్రగతిని తెలియజేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9వసంతాలలో అన్ని రంగాలలో అద్వితీయమైన ప్రగతి సాధించి బంగారు తెలంగాణగా చాటుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు నాణ్యమైన విద్యుత్ అందించకపోవడంతో జీవనయానంలో పశువులే కాకుండా మనుషులు సైతం ప్రాణాలు కోల్పోయారన్నారు. విద్యుత్‌శాఖ పనితీరు మెరుగుపర్చుకున్నదని ప్రణాళికబద్ధంగా కృషిచేస్తూ నాణ్యమైన విద్యుత్‌ను 24గంటలు అందించేలా





అద్భుతమైన ప్రగతిలో కొనసాగుతుందన్నారు. నేడుకూడా మనుషుల ప్రాణాలను విద్యుత్ ప్రమాదంతోనే కోల్పోతుందని కేవలం మన నిర్లక్ష్యం మాత్రమేనని విద్యుత్ రంగం కాదన్నారు. అడవులలో వన్యమృగాల వేటకు విద్యుత్ వినియోగించడం, చేపలు పట్టుటకు విద్యుత్ వినియోగించడం ప్రాణాలతో చెలగాటాలు ఆడుతూ అవగాహన లేకుండా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ప్రదర్శించిన ఎగ్జిబిషన్ వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా నిలిలిందన్నారు. ఈ కార్యక్రమంలోఆర్డివో కొమురయ్య, మున్సిపల్‌చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎంపిపి మాధవి, వైస్‌చైర్మన్ ఫరీద్, విద్యుత్‌శాఖ అధికారి నరేష్, డిఈ సునితదేవి, కౌన్సిలర్ ఎడ్ల వేణు, వార్డు కౌన్సిలర్లు, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యుపిఏ ముందు చూపువల్లనే

# 24గంటల కరెంటు : బెల్లయ్యనాయక్



**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో 24గంటల కరెంట్ కొనసాగటానికి నాటి యుపిఏ ప్రభుత్వముందు చూపు వల్లనే సాద్యమైందని అదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలైన హిమాచల్‌ప్రదేశ్, జమ్మకాశ్మీర్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో నిరంతరం నీరు ఉండటం వల్ల కరెంట్ ఉత్పతి నిరంతం కొనసాగటంతో అ ప్రాంతాల నుండి కరెంట్‌ను సౌత్ నార్త్‌కు కరెంట్ ఇవ్వడం జరిగిందని ఇది మన్మోహన్ సింగ్ ముందుచూపువల్లనే సాద్యమైందని అదేవిదంగా తెలంగాణలో కూడా రెండు చోట్ల విద్యుత్ ప్రాజెక్టులు యుపిఏ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభమై 2015లో పూర్తికావడంవల్ల 36వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పతి పెరగటంతో 2015 నుంచి కరెంట్ ఇబ్బందులు లేకుండా పోయినవని అన్నారు.విభజన సమయంలో జనాభా ప్రాతిపదికన విద్యుత్‌ను కెటాయించాల్సి ఉండగా యుపిఏ చొరవతో వాడకంను ప్రతిపాదికగా తీసుకుని 42శాతం జనాభాకు 58శాతం విద్యుత్‌ను కెటాయించడవల్ల కూడా కరెంట్ ఇబ్బంది లేకుండా ఉంది 2014సంవత్సరంలోనే కొంత ఇబ్బంది ఏర్పడిందని 2015నుండి అ ఇబ్బంది కూడా లేకుండా పోవడానికి ప్రదాన కారకుడు మన్మోహన్ సింగ్‌అని అన్నారు.సోమేశ్‌కుమార్‌ను పెట్టుకోవడం ప్రదా ఉద్దేశం తెలంగాణభూముల దొంగతనం చెయ్యడంలో సోమేశ్ సిద్ధహస్తుడు అందుకే ప్రత్యేకంగా నియమించుకుండుఅని అన్నారు.కెసిఆర్‌కు తెలంగాణ పై ప్రేమలేదని అందుకు నాడుపార్లమెంటులో తెలంగాణ బిల్లుపెట్టిన సమయంలో పార్లమెంటులో లేడని దీన్ని బట్టె కెసిఆర్ చిత్తశుద్దిని అర్ధంచేసుకోచ్చునని అన్నారు.దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలు పక్కదారి పట్టించడానికే నని కాని తెలంగాణ ప్రజలు తెలివైన వారని అన్ని గమనించి సమయం వచ్చినప్పుడు వారి సత్తాను చాటుతారని స్పష్టం చేశారు.ఈ విలేకరుల మాజీ జడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంటేశ్వర్లు ఓబిసి జిల్లాఅధ్యక్షుడు మేకవీరన్న, ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి వెంకట్‌నాయక్ ,ఎస్సీ సెల్ కోర్డినేటర్ తిప్పర్తి శ్రీదర్,నాయకులు శంకర్ ,విష్ణు, వీరభద్రం, యుగేందర్‌రెడ్డి, పుణ్యపుర్తి అయిలయ్య,కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా చెరువుపండుగను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీన ఊరూరా చెరువుల పండుగ దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఘనంగా పండుగ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు జరుగుతున్న కార్యక్రమాల గురించి రోజువారి డాక్యుమెంటరీ సిద్దం చేయాలని సూచించారు. రేపు జరగబోయే పారిశ్రామిక దినోత్సవం సందర్భంగా ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో చెరువుల వద్ద ఉన్న దేవాలయాలకు (కట్టమైసమ్మ) ప్రత్యేక పూజలు నిర్వహించాలని చెరువుల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భోజనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ కెడ్లుసన ఏర్పాటు చేసి చెరువుల వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని సూచించారు. అనంతరం ఈనెల ఎనిమిదవ తేదీన మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో 22వ తేదీ వరకు నిర్వహించబోయే ప్రతీ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్ సింగ్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్స్ లేకుండా రోజువారి కార్యక్రమాలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.వినోద్‌కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఇస్మాయిల్, ఆర్డీవో కృష్ణవేణి, డీపీవో రంగాచారి, ఇరిగేషన్ ఇంజనీర్ సుధీర్, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగులు, అన్నిశాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటన ప్రాంతాలను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్పీచైర్మన్

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**

ఈ నెల 7వ తేదీన మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటిఆర్ పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రఖ్యాత రామప్ప దేవాలయంలో ఏర్పాట్లు వేదిక పరిశీలన కోసం జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య, ఎస్పీ గౌస్‌ఆలంలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్, కలెక్టర్, ఎస్పీ, దేవాలయ ప్రాంగణం చెరువు కట్టతూములు, హెలిప్యాడ్, తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, ఇరిగేషన్ సీఈ విజయభాస్కర్‌రావు, ఇరిగేషన్ ఈఈ



జగదీష్, తహసిల్దార్ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, సంబందిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణికి ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగాసోమవారం సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియా జేకే కాలనీ సింగరేణి పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కార్మిక పక్షపాతి అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కారుణ్య నియామకాల వల్ల కార్మిక కుటుంబాల్లో ఆనందం వెల్లు విరుస్తుందని తెలిపారు. సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లెందుకు పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. విద్యుత్తు వాడకాన్ని తగ్గించుకునేందుకు మొదటి దశలో సింగరేణి సంస్థ 300 మెగావాట్ల సామర్థ్యంతో 14 సోలార్ ప్లాంట్లను 8 ఏరియాల్లో చేపట్టడం జరిగిందని, ఇప్పటికి 254 మెగా వాట్ల సామర్థ్యం గల ప్లాంట్ పూర్తయి విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. సంస్థలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓసీ కొరకు సంభకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడుతూ సంస్థ వ్యాప్తంగా ఇప్పటి వరకు 11,685 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా రెగ్యూలరైజేషన్ చేసినట్లు తెలిపారు. పనిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ గతంలో రూ.లక్ష ఉండేదని, ప్రస్తుతం దానిని రూ.10 లక్షలకు పెంచారని వివరించారు. ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత సంస్థల్లో డిగ్రీలు చదువుతున్న పిల్లలకు మొత్తం ఫీజును సంస్థ చెల్లిస్తుందని తెలిపారు. ఇల్లెందు ఏరియా మనుగడకు ఎలాంటి డోకా లేదని అతి త్వరలోనే జేకే ఓసీ పొడగింపు ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని వివరించారు. ముందుగా జీఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ఆచార్య జయశంకర్ చిత్రపటాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగరేణి లఘు చిత్రాన్ని జీఎం ప్రారంభించారు. ఉత్తమ ఉద్యోగులకు సన్మానంతో పాటు కారుణ్య నియామకాలు, ఉన్నత విద్య ఫీజు రియంబర్స్‌మెంట్, గృహ నిర్మాణానికి రూ.10 లక్షల వడ్డీ చెల్లింపు పత్రాలను కార్మికులకు అందజేశారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహిళలకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సేవా అధ్యక్షురాలు మధురవాణి, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ లింగాల జగన్నాథం, బీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ నాయిని సైదులు, హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ బాలప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీవైపీఎం జి.శ్రీహరి, సింగరేణి అధికారులు, కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 12న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటియు భద్రాద్రి జిల్లా ఉపాధ్యాక్షురాలు ఈసం వెంకటమ్మ,ఇల్లందు ప్రాంతీయ కన్వీనర్ అబ్దుల్ నబీలు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి రాష్టంలో ఆశావర్కర్లు పేద ప్రజలకు సేవలను అందిస్తున్నారని, ఆసుపత్రిలో డేలివరిలు చేయించడం ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారని,కనీస వేతనం,పెన్షన్‌లు, ఉద్యోగభద్రత తదితర చట్టబద్ద సౌకర్యాలు ఏమి ఇప్పటి వరకు కల్పించలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా కొత్తగా ఆశాలకు పరీక్షలు నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించని ఆశాలను ఇంటికి పంపాలనే నిర్ణయం చేసిందని, ఇది ఆశాలను కించపరచడంతో పాటు సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని, ఆశాలకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని,పెరుగుతన్న ధరలకు అనుగుణంగా ఆశాలకు 18వేల వేతనం ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా సులానగర్ ప్రాథమిక వైద్యాశాల వైద్యాధికారి దినేష్‌కు వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు, నాయకులు మజహరి, కే.హైమా, డి. సుగుణ, జి. రాంబాయి, పి. కవిత, జి. మంగతాయి, ఈ.రాజేశ్వరి,చంద్రకళ, విజయ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

విద్యుత్తు రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ ప్రగతి మహోత్సవం ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ఉన్న ఎస్ఎస్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యుత్తు శాఖతోనే నిరంతర వెలుగులు తెలంగాణలోనే 24 గంటల ఉచిత విద్యుత్తు సాధ్యమౌతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఉచిత విద్యుత్తుతో పాటు వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్నారని వివరించారు. అటు వ్యవసాయానికి ఇటు పరిశ్రమలకు 24 గంటల విద్యుత్తు ఇస్తున్న ఘనత ఒక్క సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి మూల కారణం విద్యుత్తు సౌకర్యమేనని కొనియాడారు. సమావేశానికి ఇన్‌ఛార్జి డీఈ భద్రు పవార్ అధ్యక్షత వహించగా, మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా ఇన్‌ఛార్జి సీఈ కె.కిషన్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లెందు సబ్ డివిజన్ ఏడీఈ కోటేశ్వరరావు, కొత్తలింగాల ఏడీఈ ఆనంద్‌కుమార్, ఇల్లెందు ఏఏవో గోవర్ధన్, ఇల్లెందు రూరల్, టౌన్ ఏఈలు, గార్ల, కొత్తలింగాల, టేకులపల్లి, బొమ్మనపల్లి ఏఈలు, ఇల్లెందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, బొజ్జాయిగూడెం సర్పంచి చీమల వెంకటేశ్వర్లు, ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, విద్యుత్తు శాఖ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఆర్థిక సహాయం అందజేత



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని కొప్పురాయి పంచాయతీలో ఇటీవలే ఆనారోగ్యంతో వేప మంగయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియహరిసింగ్‌నాయక్ సోమవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ భూక్య రాథ, స్థానిక సర్పంచ్ మంగమ్మ, ఎంపీటిసి చింత శాంతకుమారి,బొప్పెన వెంకట సుబ్బారావు, ఈసాల రవి, గుగులోత్ రమేష్, ఆంతోటి రాకేష్, కాలే అభినయ్ తదితరులు ఉన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని పాస్టర్స్‌ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుట్లు జిల్లా నాయకులు బల్లెం చిట్టి బాబు సోమవారం తెలిపారు.పాస్టర్స్ కమిటీ ప్రసిడెంట్‌గా బల్లెం జాన్‌రాజు, ఉపాధ్యాక్షులుగా రాజు, కోశాధికారిగా హానోకు, పిల్లా అబ్రాహాం, బోయాజు, కమిటీ సభ్యులుగా సంధ్యారాణిని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చిట్టి బాబు మాట్లాడారు. యంపీ బాబురావు పాస్టర్ల మీద చేసిన మాటలన వెనక్కు తీసుకోని తక్షణమే క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. ఆనంతరం అర్హులైన పేద క్రైస్తవ పాస్టర్లకు డబుల్ బెడ్ రూం,దళిత బంధువు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని క్రైస్తవ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. చేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భానుడి ప్రతాపంతో గత కొద్ది రోజులుగా తోపుడు బండ్లపై కొబ్బరి బోండాలు, పూలు, పండ్లు, కూరగాయలు, సోడాలు అమ్ముకునే వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన చేతన ఫౌండేషన్ వారు పట్టణంలోని జగదాంబ సెంటర్, మార్కెట్, కొత్తబస్టాండ్, సెంటర్లలోని చిరు వ్యాపారులకు గొడుగులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూక్య సత్తులాల్, మనోహర్, సత్యనారాయణ, మెరుగు కార్తీక్, కలవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనమా....సిబ్బంది చేతివాటమా.....?

### - సహకార బ్యాంక్‌లో 8లక్షల నగదు మాయం- వివరాలు సేకరించిన క్లూస్ టీం......విచారిస్తున్న పోలీసులు

*గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలోని కీతవారిగూడెంలో సహకారబ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు 8లక్షల రూపాయల బెండల్ మాయమైంది. బ్యాంక్ వెనుక గదిలో ఉన్న కిటికి చువ్వలు తొలగించి ఉన్నాయి. దీంతో గుర్తుతెలయని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం బ్యాంక్ క్యాషియర్ లాకర్ నుంచి తెచ్చిన 8లక్షల రూపాయలు క్యాష్ కౌంటర్‌లో ఉంచి బ్యాంక్‌కు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆదివారం సెలవు కావటంతో బ్యాంక్ తీయలేదు. సోమవారం ఉదయం బ్యాంక్ తెరిచి చూడగా క్యాష్ కౌంటర్ ఓపెన్ చేసి ఉండటంతో గమనించిన క్యాషియర్ బ్యాంక్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. తెరిచి ఉంచిన క్యాష్ కౌంటర్ నుంచి 8లక్షల రూపాయల బెండల్ ఒకటి మాయమైంది. ఇతర సొరుగులలో ఉన్న రెండువేల రూపాయల నోట్లు, 5వందల రూపాయల నోట్లు అలాగే ఉన్నాయి. ఇవి కూడా సుమారు లక్షకు పైగా ఉన్నాయి. కాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కేవలం 8లక్షల రూపాయల బెండల్ మాత్రమే తీసుకెళ్లడం పలు అనుమానాలకు తావిస్తుంది. కిటికి తలుపులు కూడా వేయకపోవడంతో అడ్డంగా ఉన్న చువ్వలను తొలగించి దానిలోంచి వచ్చినట్లుగా ఆనవాల్లు ఉన్నా యి. అయితే కిటికి చువ్వలు తొలగించిన సమయంలో గొడలకు, కిటికి చెక్కలకు ఎలాంటి గీతలుకాని దెబ్బలుగాని కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. శనివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం బ్యాంక్‌కు తాళాలువేసి వెళ్లిపోయారు. అయితే భద్రత కలిగివున్న లాకర్ నుంచి 8లక్షల రూపాయలు సాదారణంగా ఉపయోగించే క్యాష్ కౌంటర్‌కి ఎందుకు తీసుకొచ్చినట్లు.......? ఆరోజు రైతులకు నగదు ఇచ్చేది కూడా లేదని తెలస్తుంది. అయినా క్యాష్ తీసుకురావడానికి కారణాలు తెలియాల్సి వుంది. దీంతోపాటు కేవలం 8లక్షల బెండల్ ఒక్కటే తీసు కెళ్లడం, ఇంకా అందులో లక్షకు పైగా విడివిడిగా నోట్లు ఉన్నప్పటికి ఎందుకు తీసుకెళ్లలేదు అనే విషయం పలు సందేహాలను రేకెత్తిస్తున్నాయి. క్యాష్ కౌంటర్‌కు ఉన్న సొరుగు తాళం వేసినప్పటికి సులభంగా కిందికి అని లాగితే క్యాష్ సొరుగు బయటకు వస్తున్న విషయం పోలీసులు గమనించారు. ప్రతిరోజు క్యాష్‌ను లాకర్ లో పెట్టి వెళ్లేవారు. శనివారం క్యాష్ కౌంటర్‌లోనే క్యాష్ ఉంచి వెళ్లారు. క్యాష్ కౌంటర్‌లో క్యాష్ ఉంచి మరిచిపోయిన రోజే దొంగతనం ఎలా జరిగిందనేది ప్రశ్న తలెత్తుతుంది. జరిగిన సంఘటనపై సమాచారం అందగానే గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి సిబ్బందితో బ్యాంక్‌కు వెళ్లి పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి వివరాలు సేకరించింది.

సిసి కెమెరాలు లేవు : సహకార బ్యాంక్ రైతులతో నగదు లావాదేవిలు నిర్వహిస్తున్నప్పటికి బ్యాంక్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ లేకపోవడంతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయలేదని బ్యాంక్ సిబ్బంది పేర్కొనడం గమనార్హం.

ఈవిషయంపై గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా బ్యాంక్‌లో 8లక్షలు మాయమైన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈసంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని, సంఘటనపై పలు అనుమానాలున్నాయని వివిధ కోణాల్లో విచారణ జరుపుతన్నట్లు తెలిపారు. గతంలో పలుసార్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినపప్పటికి సిసి కెమెరాలు పెట్టలేదని తెలిపారు.

# రాజకీయాల నుంచి రిటైర్డ్ కావడం లేదు

### - హుజూర్‌నగర్ ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేస్తున్నా: ఉత్తమ్

*మేళ్ళచెరువు జూన్ 5 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్త పోషం నర్సి రెడ్డి ఇంటిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత త్ మ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల నుం చి రిటైర్డ్ కావడం లేదని, పుకార్లను, తప్పుడు వార్తలను నమ్మవద్దని, హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మె ల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, భారీ మెజార్టీతో గెలుస్తానని అనా న్నరు. బిఆర్ఎస్ పాలనలో రూ.4లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వములు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణాలు మాఫీ చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను సుదీర్ఘంగా విమర్శించారు. ఈ సమావేశంలో యర గాని నాగన్నగౌడ్, కొట్టె పద్మసైదేశ్వ రరావు, చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావు, ఇరిగెల రామకృష్ణా రెడ్డితోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వరశర్మ మృతి తీరనిలోటు**

మేళ్ళచెరువులో సోమవారం కొంకపాక వెంకటేశ్వరశర్మ అంతిమయాత్రలో, అంత్యక్రియలలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరశర్మ మృతి లక్షలాది మంది భక్తులకు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలకు తీరని లోటని ఆవేదన, వ్యక్తం చేశారు.

## విషాద హృదయాలతో, విషణ్ణ వదనంతో వెంకటేశ్వరశర్మ అంతిమయాత్ర, అంత్యక్రియలు

*మేళ్ళచెరువు జూన్ 5 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం బ్రాహ్మణ అర్చక సంఘ దిగ్గజం, శ్రీస్వయంభు శంభులింగేశ్వరవిశ్రాంత ప్రధాన అర చకులు కొంకపాక వెంకటేశ్వరశర మ్ర అంతిమ యాత్ర, అంత్యక్రియలు వేలాదిమంది పెద్దలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, బ్రాహ్మణ సంఘాల పెద్దలు, బంధుమిత్రులు, వేలాదిమంది స్థానిక ప్రజల సమక్షంలో విషాద హృదయాలతో,



విషణ్ణవదనంతో అంత్యక్రియల కార్య క్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. భారీ సంఖ్యలోఉన్న అభిమానులతో, భక్తులతో అంతిమయాత్ర ఊరేగింపు కార్యక్రమం భారీ స్థాయిలో జరిగింది. వెంకటేశ్వరశర్మను చివరిసారిగా చూసేందుకు ఇంటిప్రాంగణం, వీధులు పట్టకుండా భారీ



సంఖ్యలో అభిమానులు, ప్రజలు తరలివచ్చి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాప సానుభూతిని తెలియ జేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాలలో పార్లమెంట్ సభ ్యలు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, వివిధ హోదాలలో ఉన్న పెద్దలు పిల్లుట్ల రఘు, పోషం వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, వీరారెడ్డి, గుజ్జుల కొండారెడి ్డ, కొల్లు దామోదర్‌రావు, జనమంచి శ్రీనివాసశర్మ, మ ంత్రిప్రగడ శశిధర్, రమేష్, డాక్టర్ శ్రీనివాస్, కొట్టె పద్మసైదేశ ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, కొండారెడ్డి, మాశెట్టి అనంతరాములు, ఒరుగంటి నాగేశ్వరరావు, తవిడిశెట్టి నాగేశ్వరరావు, గోళ్ల సంగయ ్య, అక్కిరాజు యాదగిరి, సంపత్‌కుమార్, రొంపిచర్ల రఘురామచ క్రవర్తి, పసుపులేటి మల్లికార్జున్, బొగ్గారపు వీరభద్రరావు, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, శివవిష ్ణువర్ధనశర్మ, శివధనుంజ యశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు,



వె ా వ ా న క్ ృ ష్ణ వ ా చా ర్ ్య ల ు, వరప్రసాదాచారు ్యలు, నారాయణశర్మ, శ్రీనివాసా చార్యులు, సోమయా జులశాస్త్రి, నర్సింహమూర్తి శర్మ, వెంకటరమ ణశర్మ, నర్సింహాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ఆనెపు బ్రహ్మం, భారీ సంఖ్యలో బ్రాహ్మణ సంఘాలపెద్దలు, గ్రామ ప్రజలు




## ఘనంగా విద్యుత్ దినోత్సవ వేడుకలు





*అశ్వారావుపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గిరిజన భవన్‌లో విద్యుత్ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చీకట్లను పారద్రోలి వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు తెలంగాణ రాష్ట్రం రాకముందు ఎప్పుడు కరెంట్ ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలిసేది కాదని దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. నా తెలంగాణ ప్రజలు కష్టాలు తీర్చాలనే సంకల్పంతో 14ఏండ్లు కెసిఆర్ పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్న అనంతరం సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ కార్మికులను ఘనంగా సత్కరించారు. అదే విధంగా కార్యక్రమంలో భాగంగా నృత్యాలు చేసిన కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



*దమ్మపేట, జూన్ 5 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెద్దగొల్లగూడెంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడాకారులకు పెద్ద ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీగ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడాకారులకు పెద్ద ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, యాట్ల సావిత్రి, తోట నాగమణి, రూప్ సింగ్, దారా యుగంధర్, గుత్త రాజా, జలగం వాసు, అంకత ఉమామహేశ్వరావు, రావుల శ్రీను, రావూరి వీరయ్య, అబ్దుల్‌జిన్నా తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల వద్ద రైతులు రశీదు తీసుకోవాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన 5*

వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు విత్తనాల డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసినపుడు తప్పని సరిగా రశీదులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. కారేపల్లిలో సోమవారం విత్తనాల దుకాణాల్లో రికార్డులను పరిశీలించటంతోపాటు స్టాకు వివరాలను తనిఖీ చేసారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ సిబ్బంది సూచనలను ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. విత్తనాల కొనుగోలులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ప్రవేటు విత్తన పురుగు మందుల సంస్థల ప్రచారాలకు ఆకర్షితులు కాకుండా వ్యవసాయ శాఖ అధికారులు



శాస్త్రవేత్తల సలహాలు విదిగా పాటించాల్సి ఉంటుందన్నారు. సీల్డు చేసి దృవీకరణ పత్రం ఉన్న బస్తాల్లోని విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని బస్తాపై లాట్ నంబర్, విత్తన రకం గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు రైతులు ప్రధానంగా విత్తన సంచులపై మొలకెత్తే శాతాన్ని చూసుకుని పంట పొలాల్లో విత్తు కోవాలన్నారు. విత్తనాలు వేసిన తరువాత ఖాళీ ప్యాకెట్లు,కవర్లు రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. ప్రధానంగా రైతులు కొనుగోలు బిల్లుపై నంబర్ విత్తనరకం గడువు తేదీ రాయించుకుని డీలర్ల సంతకాలు తీసుకోవాలన్నారు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్త ధృవీకరించిన విత్తనాలు కొనుగోలు సమయంలో బస్తాపై నీటి వర్ణం టాగ్ చూడాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన పురుగుమందులను అవసరం మేరకు కొనుగోలు చేసి పిచికారి చేయాలన్నారు. లైసెన్సు లేని డీలర్లు ఎరువులు విత్తనాలు పురుగుమందులు విక్రయిస్తుంటే సమీప వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు

## బడిబాట ర్యాలీ



*నడిగూడెం, జూన్ 5 ప్రభాతవార్త*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని సిరిపురంలోని ప్రాధమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. చదువుకుంటే భవిష్యత్ బాగుంటుందని సూచించారు. బాల కార్మికులు పనులకు వెళ్లకుండా బడిబాట పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట ర్యాలీలు చేపట్టారు.

## సామూహిక సీమంతాలు

*మునగాల, జూన్ 5 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4 ఆధ్వర్యంలో సోమవారం సామూహిక సీమంతం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పండ్లు, పోషక విలువలతో కలిగిన ఆహారం, నూతన వస్త్రాలను అందించి సామూహిక సీమంతాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జి. సంధ్యారాణి, ఆయాలు రేష్మ, గర్భిణీలు పాల్గొన్నారు.

## మృత్యువాత పడుతున్న గేదెలు

*మునగాల, జూన్ 5 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గేదెలు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నాయి. వేసవి కాలంలో గేదెలను మేత కోసం బయటకు వదలడంతో జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో వెళ్తున్న గేదెలను గుర్తించలేని వాహనదారులు ఢీకొట్టడంతో గేదెలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో పశు యజమానులు తీవ్ర నష్టానికి గురవుతు న్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఇటీవల సుమారు 100 వరకు గేదెలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడడం భాదాకరం. ఒక్కొక్క గేదె విలువ వేల రూపాయల్లో ఉండడంతో పశు పెంపకందారులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పాడిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధితురాలిని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన 5*

సింగరేణి మండలం గేటుకారేపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు బార్య నాగమ్మ ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న క్రమంలో సోమవారం మండల బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీచైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ బానోతు కుమార్, సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, జగ్గయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ రాంకిషోర్‌నాయక్, యర్రబెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాగ్ ఆధారంగా పశు యజయమానికి అప్పగించిన గ్రామస్తులు

*మునగాల, జూన్ 5 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందా పురంలో ఇటీవల మేతకు వెళ్లిన గేదె తిరిగి ఇంటికి చేరకుండా అడవిలో ఈనడంతో గ్రామస్తులు పశు యజమానికి అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముకుందాపురంలో మునగాలకు చెందిన జి. యాదయ్యకు చెందిన గేదె మేత కోసం వెళ్లి సోమవారం పంట పొలాల్లో ఈనింది. విషయాన్ని గమనించిన రైతులు గేదె చెవికి ఉన్న ఆధార్ ట్యాగ్ ఆధారంగా వెటర్నరీ సిబ్బంది సహకారంతో సమాచారం తెలుసుకుని సంబంధిత పశు యజమానికి గేదె, దూడను అప్పగించారు. దీంతో పశు యజమాని వారికి కృతజ్ఞలు తెలిపారు.

## ఎస్ఐ అనిల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

*అనంతగిరి, జూన్ 5 ప్రభాతవార్త*

అనంతగిరి ఎస్ఐగా అనిల్‌రెడ్డి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఐలయ్య అనిల్‌రెడ్డికి భాధ్యతలను అప్పగించారు. కేతేపల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌రెడ్డి ఇటీవల బదిలీపై అనంతగిరి స్టేషన్‌కు వచ్చారు. భాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతలకు పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




## అవుట్ సోర్సింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన 5*



సింగరేణి మండలం కారేపల్లిలో నిర్వహిస్తున్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, వైరా గర్ల్స్ పాఠశాలలో పలు ఖాళీలను భర్తీచేసేందుకు అవుట్ సోర్సింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం శైలజ అన్నారు కారేపల్లిలో సోమవారం మాట్లాడుతూ వివిధ ఉద్యోగాలకు సంబందించి అభ్యర్థులకు బిఎడ్ పిజి, బిపిఇడి ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు దరఖాస్తులను జూన్ 10లోపు మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కాంపె ్లక్స్‌లో అందజేయాలన్నారు మరిన్ని వివరాల కోసం 799 5057 902 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు.

## పోలంపల్లిలో బడిబాట ర్యాలీ



### -ఇంటింటికి తిరుగుతూ ఉపాధ్యాయుల ప్రచారం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన 5*

సింగరేణి మండలం పోలంపల్లి ప్రాధమిక పాఠశాలలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ ఉపాధ్యాయులు, సిబ్బంది 1వ తరగతికి చెందిన పలువురు విద్యార్థుల పేర్లను నమోదు చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు అజ్మీర వీరునాయక్ మాట్లాడుతూ మరో వారం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న ప్రభుత్వం ఇంత వరకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేయలేదన్నారు. త్వరగా విద్యార్థులకు పాఠశాల ప్రారంభం అయ్యేలోపు పుస్తకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆయా శ్రీలత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ సంబరాల్లో సింగరేణి నేతలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన 5*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా వైరాలో జరిగిన తెలంగాణ విద్యుత్ సంబరాల్లో సింగరేణి మండలానికి చెందిన బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి శకుంతల, మండల అధ్యక్షులు పి ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపిటిసిలు దారావత్ పాండ్యానాయక్, భూక్యా సోనీ జామ్లా, సర్పంచ్‌లు బానోతు కుమార్,మాలోతు కిషోర్, బానోతు సక్రాం, సక్రుమారు, బానోతు సంద్యారాందాస్, బానోతు పద్మామోహన్, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, బత్తుల శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, సాయిన్ని తిరుపతయ్య, మండల మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, యర్రబెల్లి రఘు, బిందె రమేష్, బానోతు

# సత్తుపల్లి అభివృద్ధికి రూ.250 కోట్ల సింగరేణి నిధులు

### -సింగరేణి సంస్థ వాళ్లే నిరంతర విద్యుత్ సరఫరా -సింగరేణి సంబరాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే








**సత్తుపల్లి ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అయిన సోమవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సింగరేణి జిఎం గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ జెండా ఆవిష్కరించి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జిఎం గెస్ట్ హౌసన నుంచి సింగరేణి రన్ ప్రారంభించగా రన్ను అగ్రభాగాన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిఎం జక్కం రమేష్, ప్రాజెక్టు అధికారులు ఎస్.వెంకటాచారి, ఎంవి.నరసింహారావులు ఉండగా సింగరేణి ఉద్యోగులు కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ రన్‌లో పాలొన్నారు. రన్ ప్రధాన రోడ్డు మీదగా రింగ్ సెంటర్ వద్దకు వెళ్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి జెవిఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సింగరేణి సంబరాల వేదిక వద్దకు రన్ చేరుకుంది. రన్‌కు ముందు భాగానే సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమ్ము డాన్సులు, లంబాడి డాన్సులు, గంగిరెదుద్దలు, రేలారేలా సాంగ్స్, బోనాలు బతుకమ్మలు తదితర ఎనిమిది రకాల సంస్కృతిక కార్యక్రమాలు ఈ రణలో భాగస్వాములై మధ్య మధ్యలో వారి ప్రదర్శనలో సూపర్‌లను ఆకట్టుకున్నాయి. అనంతరం జెవిఆర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పీ.గౌతమ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఏకైక పెద్ద బొగు ఉత్పత్తి గని ఈ ప్రాంతంలో ఉండటం మన అదృష్టంగా వారన్నారు. సిఎస్ఆర్ డిఎంఎఫ్టి నిధులు వల్ల సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, మంనీరు, పాఠశాలలో డ్రైనేజీలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉత వైద్య శిబిరాలు, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తదితర ఎన్నో సౌకర్యాలు కల్పిండచడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సిహెచ్.సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్‌రావు, చైర్మన్ కోసంపూడి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, ఇంజనీర్ రఘురాం రెడ్డి, ఏరియా పర్స నల్ అధికారి శామ్యూల్ సుధాకర్, ఎస్ఓటుజిఎం కోటిరెడ్డి, పీఓ జీకే ఓసి రమేష్, యుజి ఏజెంట్ రవీందర్, మేనేజర్ బుడగం రామకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి



రమణారెడ్డి, సివిల్ ఎస్సీ షేకన మదీనా భాష అధికారులు, అనధికారలు పాల్గొన్నారు.




## 7వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ఈ నెల 7వ తేదీన నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రూప్ మీటింగ్‌లో జిల్లా నాయకులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలివ్వాలని, ఖాళీ స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని, ధరణి వెబ్‌సైట్‌ను సరిచేయాలని తదితర డిమాండ్లతో జరిగే ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, ఎస్‌కె. జాని, వాలియా రావేలు, మరియమ్మ, పుల్లమ్మ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు జూట్ బ్యాగ్‌లు పంపిణి



**తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త**
తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, ఈఓ వై. సువర్ణ ఉమ ఉపాధి హామి కూలీలకు జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. సోమవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలోనే పంపిణీ చేయటం ఆనందంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసుబ్, శ్రీనివాసరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, బిల్ కలెక్టర్ షేక్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**మునగాల, జూన్ 5 ప్రభాతవార్త**
పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ అన్నారు. సోమవారం నర్సింహాపురం గ్రామంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ తన పుట్టిన రోజు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన ఇంటి ఆవరణలో మూడు మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సలు తదితర సమయాల్లో మొక్కలు నాటాలన్నారు.

# భార్యను హత్యచేసిన భర్త ..!

### -ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం -ఓ యూట్యూబ్ ఛానెల్ విలేఖరి ఘనకార్యం

**చర్ల, ప్రభాతవార్త :**
భార్యను హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేసేడు ఓ ప్రబుద్ధుడు. కానీ ఇది ఆత్మహత్య కాదు హత్య అని తెలియడంతో హవాక్కయ్యారు సభ్యసమాజం. ఓ పవిత్రమైన వృత్తిలో ఉండి ఇటువంటి సంఘటనలకు పాల్పడటం జీర్ణించుకోలేకపోతున్నారు పట్టణ ప్రజలు. వివరాలలోకి వాజేడు మండలం ప్రగళ్ళపల్లి గ్రామంకు చెందిన పుల్లూరి రాఘవులు పోలీసు స్టేషన్ నందు తన సోదరి పాతగట్ల సుజాత (భర్తపేరు రవి) అనుమానాస్పద మృతి పట్ల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులోని అంశాల ప్రకారం మృతురాలు కొత్తగట్ల సుజాత (27) 10 సంవత్సరాల క్రితం కారేపల్లి మండలం గేట్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాత కట్ల రవి అనే వ్యక్తిని వివాహం చేసుకున్నాడని, వారికి ఇద్దరు అబ్బాయిలు సంతానమని, గత కొంతకాలంగా పాతగట్ల రవి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తరుచుగా తన భార్య పాతగట్ల సుజాతతో గొడవలు పడుతూ శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని, ఈ గొడవల్లో భాగంగానే గత ఆరు నెలల క్రితం పాతగట్ల రవి తన భార్య సుజాతను పిల్లలతో సహా తీసుకుని వచ్చి చర్ల నివాసం ఉంచాడని, గత వారం రోజులుగా తన సోదరిని మానసికంగా వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తన సోదరిని సోమవారం ఉదయం 1 గంటల సమయంలో మృతిచెందిందని అనే సమాచారం తెలుసుకుని వచ్చి చూడగా మృతురాలు మెడమీద తాగు బిగించిన గుర్తులు ఉండడంతో మృతురాలు మరణంపై అనుమానం వచ్చి పోలీసు స్టేషన్ చర్ల నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు అనుమానాస్పద మృతికింద కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారుల సమక్షంలో శివపంచనామా నిర్వహించి సరైన మరణ కారణాన్ని నిర్ధారించుటకు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించారు. ఇట్టి కేసులో మృతురాలి కుటుంబ సభ్యులు మృతురాలి భర్త పాతగట్ల రవి (వీ5 న్యూస్ ఛానెల్ రిపోర్టర్)పైన అనుమానాం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనుమానితుడు పరారీలో ఉన్నాడు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**సూర్యాపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త**
అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌ను కుదించి వేస్తుందని తెలంగణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, బికేఎంయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెమిడాల రాజు, ధూళిపాల ధనుంజయనాయుడు, డిబిఎస్‌యు జిల్లా ఇంచార్జి దాసరి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వ్యవసాయ రంగంలో యంత్రాలు రావడంతో వ్యవసాయ కార్మికులకు వ్యవసాయంలో పని దొరకడం లేదని ఉపాధి హామీ పైనే



వ్యవసాయ కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి వారి జీవితాలను నాశనం చేస్తూ ఉపాధిని రద్దు చేస్తూ వ్యవసాయ కార్మికులు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం దాపురించిందన్నారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. జిల్లాలో రూ. 11 కోట్లకు పైగా ఉపాధి కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మొబైల్ మానిటరింగ్ సిస్టం వల్ల ఉపాధి కూలీలు రెండు పూటలా ఫోటోలు అప్‌లోడ్ చేయాలని నిబంధనలు పెట్టడం మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజు వారీ రూ. 600 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పులుసు సత్యం, సోమపంగు జానయ్య, వెంకటేశ్వర్లు, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, కొల్లూరి బాబు, కిన్నెర వెంకన్న, పాల్గొన్నారు.

## ఎన్సీసీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



<u>*ఆలేరు, జూన్ 5, ప్రభాతవార్త:*</u>

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన ర్యాలీ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. 10వ ఎన్సీసీ బెటాలియన్, వరంగల్ వారి ఆదేశాల మేరకు మేరీ లైఫ్ స్టైల్ పర్ పన్విరాన్మెంట్ కార్యక్రమంలో బాగంగా అవగాహన ర్యాలీ జరిపామని అనంతరం మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ ఎన్సీసీ కాడెట్లచే చేయించామని, అలాగే వ్యసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాడెట్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని, పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి, అవసరమైన అవగాహన పెంచడానికి ఈరోజు చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామసుందరి లక్ష్మమ్మ, నవీన్‌కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలి



<u>*ఆలేరు, జూన్ 5, ప్రభాతవార్త:*</u>

గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ అన్నారు. సోమవారం మహేంద్ర అన్న యువసేక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పురస్కరించుకొని వెటరన్ లెవెన్, ఆలేరు జూనియర్ జట్లు తలపడగా వెటరన్ లెవెన్ విజయం సాధించడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన శ్రీనాథ్‌కు పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ అవార్డును అందజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు జూకంటి వెంకటేష్, పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, 6వ వార్డు అధ్యక్షులు పల్లె మహేష్, దూడ మధుసుదన్, ఎస్కే మహమూద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా కరెంటును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

<u>*రామన్నపేట, జూన్5 ప్రభాతవార్త*</u>

దేశంలో ప్రజలకు నిరంతరాయంగా కరెంటును సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో నల్లంగొండ జిల్లా పరిషత్తు చైర్మన్ బండా నరెందర్‌రెడ్డితో కలిసివారు పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల ఏలుబడిలో కమ్ముకున్న చీకట్లను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు అప్పటికే ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ విద్యుత్ రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి దేశానికే దారిచూపే టార్చ్‌లైట్ మాదిరిగా తెలంగాణ నిలిచిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కరెంట్ కోతలు, పవర్‌హాలిడేలు, కరెంట్ కోసం ప్రజలు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు, సబ్‌స్టేషన్‌ల ఎదుట రాస్తారోకోలు కంటికి కనిపించేవని తెలిపారు. 2014లో సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిత్యం వెలుగులు పంచుతున్నారని, నేడు యావత్ భారతదేశంలోనే కరెంట్ కోతలు లేని ఒకే ఒక రాష్ట్రంగా తెలంగాణ పేరుగాంచిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ కే.సీ.ఆర్‌దేనని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోజుకు కేవలం 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే ఉండేదని, కే.సీ.ఆర్ తీసుకున్న సంచలన నిర్ణయంతో ఆ ఉత్పత్తి కాస్తా 18,567 మెగావాట్లకు చేరుకుందని, కే.సీ.ఆర నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతికి ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి,ఇ సామల రవిప్రసాద్, ఏ.డి.ఇలు సి.హెచ్ నరేష్‌కుమార్, మట్ట శ్రీకాంత్, ఏ.ఇ జె.నర్సింహ, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి, నంద్యాల భిక్షంరెడ్డి, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాదవరెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి, ఎడ్ల మహేంధర్‌రెడ్డి, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, రేఖ యాదయ్య, అప్పం లక్ష్మీనర్సు, పోతరాజు సాయికుమార , ఎం.డి ఆమేర్, మీర్జా అస్లాంబేగ్ పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం



<u>*నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*</u>

రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమై ందని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి కూడా రుణమాఫీ అమలు చేయలని దుస్దితిలో కేసిఆర్ ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. సోమవారం నాచేపల్లి గ్రామం నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో ఆయన పాల్గొని పోస్టుకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాభోయే ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు సంజీవరావు, రవి, కోటేశ్వరరావు, రమేష్, లింగయ్య, సైదులు, వెంకటేష్, వీరబాబు, వినయ్, పాపారావు, యాతాకులశ్రీనాథ్ ,మోహన్,సంతోష్ పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

<u>*పెద్దవూర, జూన్ 5 ప్రభాతవార్త:*</u>

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాయినవానికుంట గ్రామంలో మండల నాయకుడు, గ్రామవాసి వినయ్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ విక్రమ్‌రెడ్డి పిలుపు మేరకు ఆ గ్రామానికి వెళ్లి యాదవుల ఆరాధ్యదైవం శ్రీ గంగమ్మతల్లి జాతర సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే మండలంలోని పోతునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.50వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన మేకల లక్ష్మయ్య, కత్తి గోవిందరెడ్డికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనురాధసుందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, చింతపల్లి సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు పగడాల సైదులు, బుర్రి రాంరెడ్డి, వజ్జ ప్రసాద్, నడ్డి సత్యం, నాగార్జునరెడ్డి, శ్రీనాథ్,



తిక్కనబోయిన వెంకన్న, కరీం, ముస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## గౌడులకు కంఠమహేశ్వరస్వామి ఆశీస్సులు లభించాలి

<u>*మోతె, జూన్ 5, ప్రబాతవార్త:*</u>

గౌడ కులస్తులకు కంఠమహేశ్వరస్వామి, పరమశివుడి ఆశీస్సులు ఎల్లవేలలా లభించాలని కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అద్యక్షులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కరక్కాయల గూడెం గ్రామంలో నూతనంగా గుడి నిర్మాణం చేసుకొని కంఠమహేశ్వరస్వామి సురమాంబ తల్లి పరమశివుడు నందీశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కంఠమహేశ్వరస్వామి శివుడి కంఠంలో నుంచి ఉద్భవించిన దేవుడని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు గ్రామ దేవతలు కులదైవాలకు పుట్టినిల్లు అని అన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్




## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



<u>*నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*</u>

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించాలని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో కే.జమలారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కల్సి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అంతేకాక, ప్లాస్టిక్ నివారణలో భాగంగా నేలకొండపల్లి, రాజేశ్వరపురం గ్రామ పంచాయతీలలో జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎన్ఎస్‌పి సబ్‌డివిజన్ డిఈ మన్మధరావు, ఎంపివో శివ, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, స్దానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, గ్రామ పెద్దలు వంగవేటి నాగేవ్వరరావు, గడ్డం లక్ష్మయ్య, పగిడికత్తుల రాంబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

<u>*నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*</u>



ప్రజల ఆరోగ్యంకు హానికల్గించే ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడిం చారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడే విధం గా కృషి చేయాలని ఆమె చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్, వృక్షశాస్త్రం, ఏకో క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్ధులకు పర్యావరణ దినోత్సవం పట్ల అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పని సరిగా మొక్కలు నాటాలని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని ఆమె చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోరుతూ విద్యార్ధులు ప్లేకార్డులు చేతపట్టుకుని ప్రదర్శించి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ఎం రఫీ, వృక్షశాస్త్ర అధ్యాపకులు సిహెచ్.శ్రీనివాస్, అధ్యాపకులు ఆర్.కోటమ్మ, వివి జానకిరామారావు, డాక్టర్ వెంకటరాజం, కే.శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలో విద్యార్ధులు చేరండి

<u>*నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:*</u>

అన్ని వసతులు కల్గిన నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు విద్యార్ధులు చేరాలని నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న సోమవారం విలేకరులకు తెలిపారు. నియోజకవర్గంలోని వివిద మండలాలలో గల ఇంటర్ పాసైన విద్యార్ధినీ, విద్యార్ధులు ఇక్కడి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో చేరాలని, విద్యార్ధుల కోసం ప్రభుత్వం పక్కా భవనాలను నిర్మించిందని చెప్పారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే ఏకైక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఇక్కడే ఉందన్నారు. అనుభవంతులైన అధ్యాపకులు ఇక్కడి కళాశాలలో విద్యాభోదన చేస్తున్నారని , విద్యార్ధులకు స్కాలర్‌షిప్, బస్సు సౌకర్యం, హస్టల్ వసతి సౌకర్యం ఉన్నాయన్నారు. ఈ కళాశాలలో ఎగ్జామినేషన్ సెంటర్ కూడా ఉందని అలాగే, విద్యార్ధులకు అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారని చెప్పారు. 2008న ఇక్కడ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రారంభమైననాటి నుంచి విద్యార్ధులు మంచి ఉత్తీర్ణతా పలితాలు సాధిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని




# సింగరేణిలో ఘనంగా దశాబ్ది వేడుకలు

## - పాల్గొన్న డైరెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్




**కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు సింగరేణిలో ఘనంగా జరిగాయి. డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెడ్డాఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు ధూంధాం బృందం డప్పులతో, ఆదివాసీ గిరిజనుల ఆటపాటలతో, సింగరేణి అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో మెయిన్ హాస్పిటల్, ప్రాజెక్టు ప్లానింగ్, ఎస్టేట్స్, ఎన్విరాన్‌మెంట్, సెక్యూరిటీ, సివిల్, అకౌంట్స్ సింగరేణి కళాశాల విద్యార్థులు అన్ని హోదాల ఉద్యోగులు నృత్యాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రకాశం స్టేడియం కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సింగరేణి పుసనతక ఆవిష్కరణ, సింగరేణిపై డాక్యు మెంటరీ వీడి యోను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సీ తాతా మధు మాట్లాడుతూ... సిం గరేణి సంస్థ ఉద్యోగులు సాధించిన అద్భుత విజయాలన్నీ ఈ సింగరేణి ప్రగతి సంచిక ద్వారా తెలియజేయ ాబడ్డాయని, ఈ సంచిక ఒక నిదర్శనం అని అన్నారు. సింగరేణి లేకుండా తెలంగాణ లేదని, తెలంగాణ లేకుండా సింగరేణి లేదు అని కీర్తించారు. సింగరేణి సంస్థ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, సంస్థ సీఎండీ నుంచి సింగరేణిలో పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుడి కష్టం సింగరేణి అభివృద్ధిలో ఉందని అన్నారు. సింగరేణి అనేది తెలంగాణ గుండెకాయ లాంటిదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. తెలంగాణలో 24 గంటల నిరంతరాయ విద్యుత్ ఇస్తున్నారంటే దాని వెనుక సింగరేణి ఉద్యోగుల రెక్కల కష్టం ఉందని అన్నారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ... 134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ చాలా అభివృద్ధి పథంలో నడుస్తూ ఉందని, కొత్తగూడెంలో చాలా మైన్స్‌లలో మేము భాగస్వా ములమై ఉన్నామని అన్నారు. సింగరేణి కార్మికుల కష్టం వర్ణనాతీతం అని అన్నారు. సింగరేణి సంస్థని, కార్మి కులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇల్లు కోల్పోయిన ఎస్ఆర్‌టీ, మాయాబజార్, వనమానగర్ వాసులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... గత 9 సంవత్సరాలుగా సింగరేణి ప్రస్తానం మన దేశానికి ఆద ర్శంగా నిలిచిందంటే సింగరేణి ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. సింగరేణి అభివృద్ధి సంచిక సింగ రేణి నపగతి ఒక నిదర్శనం అని అన్నారు. సింగరేణి సంస్థ సహకారంతో సమన్వయంతో జిల్లా యంత్రాం గం చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చిందన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జీఎం పర్సనల్ బసవ య్య అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపా ధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి, శేష య్య, జనక్ ప్రసాద్, మందా నర సింహారావు, గోడ రమేష్, మాధ వ్ నాయక్, రాజీవ్‌కుమార్ పాల్గొన్నారు.













# స్వతంత్ర సమరయోధుని కుటుంబానికి ఎంపి వద్ది రాజు ఆర్థిక సాయం



**ఖమ్మం ప్రభాతవార్త :** తన దాన గుణంతో ఎందరో అభాగ్యులకు కొండంత అండగా నిలుస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తాజాగా భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని కష్టసుఖాల్లో ఉన్న ఓ కుటుంబానికి అండగా నిలిచారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ వాది ముత్యాల అసేనయ్య కుటుంబానికి అండగా నిలిచారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అసేనయ్య పదేండ్ల కిందట మరణించారు. కాగా ఆయన కుమారుడు పెద్ద బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన అంత్యక్రియలు కర్మకాండలు నిర్వహించేందుకు కూడా డబ్బుల్లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ బాధలు తెలుసుకుని ఎంపి వద్దిరాజు కర్మకాండలకు ఆర్థిక సాయం అందజేశారు. గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుండి ప్రతినిధి బి.కిరణ్ కుమార్, తనికెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, ఎస్టీయూ సంఘం నాయకులు లేడబోయిన గోపాలరావు, నాయకులు ఆకుతోట మంగపతిరావుల చేతుల మీదుగా రూ.20వేల నగదు, 5వేల విలువైన క్వింటా బియ్యం, 25కేజీల ఉల్లిగడ్డలు, మృతుడు బుచ్చయ్య సతీమణి భద్రమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, లేడబోయిన నాగే శ్వరావు, యాసా సత్యనారాయణ, పాపిట్ల ఏసు, పెద్దమళ్ల రత్తమయ్య, గడల శ్రీను తదితరులు పాల్గొన్నారు.













